News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :188 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 25, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఎన్-కన్వెన్షన్ నేలమట్టం

- తమ్మిడికుంటలో సినీ నటుడు నాగార్జునకు చెందిన కట్టడంపై హైడ్రా చర్యలు
- శనివారం ఉదయమే కూల్చివేతలు ప్రారంభం
- ఎఫ్‌టీఎల్‌లో ఉన్నందుకేనన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్



మాదాపూర్‌లో సినీ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్‌హాలును హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు శనివారం ఉదయం నేలమట్టం చేశారు. తమ్మిడికుంట చెరువును ఆక్రమించి అనుమతి లేని నిర్మాణాలతో వ్యాపారం చేస్తున్నారంటూ హైడ్రా ఈ కూల్చివేత చర్యలు చేపట్టింది. ఉదయం ప్రారంభించి.. మధ్యాహ్నం లోపు ప్రధాన కట్టడాలను కూలగొట్టగా.. మధ్యాహ్నానికి హైకోర్టు స్టే ఉత్తర్వులివ్వడంతో అధికారులు వెనుదిరిగారు. తమ్మిడికుంటను ఆక్రమించి ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినందున దాన్ని కూల్చేయాలంటూ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక నేత కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి నుంచి అందిన ఫిర్యాదులపై హైడ్రా విచారణ చేపట్టింది.

వివరాలు 2లో..

## కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెన్షన్ గ్యారంటీ

- వేతనంలో 50 శాతం వచ్చేలా కొత్తగా యూపీఎస్
- కనీసం పాతికేళ్లు సర్వీసుంటే వర్తింపు
- మిగిలిన వారికి సర్వీసును బట్టి..
- ఎన్‌పీఎస్‌లోని 23 లక్షల మందికి ప్రయోజనం
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం



కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. భాగస్వామ్య పెన్షన్ పథకం (సీపీఎస్) స్థానంలో కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) అమలు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల కనీసం 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు వేతనంలో 50 శాతం పెన్షన్ రానుంది. మిగిలిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ వర్తిస్తుంది. కనీస పెన్షన్ రావాలంటే 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలి. భాగస్వామ్య పెన్షన్ పథకంలో భాగంగా నేషనల్ పెన్షన్ సిస్టంలో (ఎన్‌పీఎస్) చేరిన 23 లక్షల మంది ఉద్యోగులకు ఈ కొత్త పథకం వర్తించనుంది. 2004 ఏప్రిల్ 1 తర్వాత సర్వీసులో చేరిన ఉద్యోగులకు ప్రస్తుతం ఎన్‌పీఎస్

వివరాలు 2లో..



## పరిశ్రమల్లో ప్రమాదాల్ని నివారించాలి

**పారిశ్రామికవేత్తలతో హోం మంత్రి అనిత**

పరిశ్రమల ప్రమాదాలను నివారించాలని, ఇలాంటి ఘటనల్లో ఇకపై ఒక్క ప్రాణం కూడా పోరాదని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలపై అనకాపల్లిలో శనివారం పారిశ్రామికవేత్తల సంఘ సభ్యులు, జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశం పెట్టి, పరిశ్రమలు ఎన్ని ఉన్నాయని అడిగితే కచ్చితమైన

వివరాలు 2లో..

## ఇక ఇసుక కొరత ఉండదు

- పట్టా భూముల్లో తవ్వకాలకూ అనుమతి
- నదీ గర్భంలో గనులశాఖ ద్వారా తవ్వకాలు
- పట్టాదారుకు టన్నుకు రూ.66 చెల్లింపు
- వచ్చే మంత్రివర్గ సమావేశంలో ప్రతిపాదన



రాష్ట్రంలో ఇసుక కొరత తీర్చేందుకు పట్టా భూముల్లో ఇసుక తవ్వేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పట్టా భూముల్లో మేట వేసిన ఇసుకను తవ్వి, వినియోగదారులకు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు గనులశాఖ ప్రతిపాదన సిద్ధం చేయగా, దీనికి ఈ నెల 28న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తీసుకోనున్నారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు, జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ)లలో కేసులు కొనసాగుతున్నాయి. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ నిబంధనల ప్రకారమే ఇసుక తవ్వకాలు జరగాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఆ నిబంధనల ప్రకారం మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలు త్వరలో మొదలుకానున్నాయి. యంత్రాలతో అక్టోబరు నుంచి ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు అనుమతులు తీసుకుంటున్నారు. ఈలోపు అన్ని జిల్లాల్లో ఇసుక నిల్వలు తగ్గుతుండడంతో.. వెంటనే నిల్వలు పెంచడంలో భాగంగా పట్టా భూముల్లో ఇసుకపై గనులశాఖ దృష్టిపెట్టింది. గతంలో ఏపీఎండీసీ ఆధ్వర్యంలో పట్టా భూముల్లో ఇసుక తవ్వి, విక్రయించారు. ఇప్పుడూ అలాగే పట్టా భూముల్లో ఇసుక తవ్వి, విక్రయించాలని, ఆ పట్టాదారుకు టన్నుకు రూ.66 చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు.

**రెండు రకాలుగా తవ్వకాలు**

నదీ గర్భంలో ఉండే పట్టా భూముల్లోని ఇసుకను.. ఆ జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్‌ఎస్‌సీ) నిర్ణయం మేరకు గనులశాఖ ద్వారా తవ్విస్తారు. ఇందులో పట్టాదారుకు చెల్లించే రూ.66, సీనరేజ్ ఛార్జీలు రూ.88, తవ్వకాలకు అయిన

వివరాలు 2లో..

## చంద్రబాబుతో మందకృష్ణ భేటీ



ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో శనివారం ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ మాదిగను చంద్రబాబు సత్కరించారు. ఎస్సీ వర్గీకరణ, తాజా రాజకీయ పరిస్థితులపై ఇద్దరూ చర్చించారు.

## ఇప్పటికే క్షమాపణ చెప్పా.. కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది



ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి మహిళా కమిషన్ కేటీఆర్ కు నోటీసులు కూడా జారీ చేసింది. ఈ క్రమంలో వివరణ ఇచ్చేందుకు మహిళా కమిషన్ ముందు హాజరయ్యారు కేటీఆర్. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు కేటీఆర్. తన వ్యాఖ్యలపై ఇప్పటికే క్షమాపణ చెప్పానని, ఇదే విషయం మహిళా కమిషన్ వద్ద కూడా చెప్పానని అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కేటీఆర్ మహిళా కమిషన్ దగ్గరకు చేరుకున్న సమయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. %ఖు=% వాహనాన్ని అడ్డుకునేం దుకు

వివరాలు 2లో..



## 38,000 చెరువులకు మహర్దశ

- సమీప జల వనరుల్లోంచి మళ్లింపు
- కొత్తగా కాలువల తవ్వకం
- చిన్న నీటి వనరుల విభాగం ప్రణాళిక

రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చేందుకు ప్రణాళికలు రచిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. అన్ని చెరువులను నీటితో నింపాలని తరచూ జలవనరుల శాఖకు దిశానిర్దేశం చేస్తున్నారు. తదనుగుణంగా తాజాగా ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ చిన్ననీటి వనరుల విభాగం అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రభుత్వ లక్ష్యాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను బేరీజు వేసుకొని, ఏం చేస్తే అన్ని చెరువులను నింపొచ్చు, తద్వారా సాగు, తాగునీటిని అందుబాటులోకి తేవచ్చో అధికారులతో చర్చించారు. అక్కడ వ్యక్తమైన ఆలోచనల మేరకు అన్ని జిల్లాల్లోని మంచినీటి చెరువులను సమీపంలోని నదులు, రిజర్వాయర్ల

వివరాలు 2లో..

## నగర వనాల అభివృద్ధికి రూ.15.4 కోట్లు

- తొలి విడతగా మంజూరుచేసిన కేంద్రం
- ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



రాష్ట్రంలోని నగర, పట్టణ ప్రాంతాల్లో 11 నగరవనాల అభివృద్ధికి కేంద్రం తొలి విడతగా రూ.15.4 కోట్లు మంజూరుచేసినట్లు ఉపముఖ్యమంత్రి, పర్యావరణ-అటవీ శాఖల మంత్రి పవన్‌కల్యాణ్ శనివారం వెల్లడించారు. ఈ నిధులతో కర్నూలులోని గార్గేయపురం, కడప, నెల్లిమర్లలోని వెలగాడ, చిత్తూరు డెయిరీ, కలిగిరికొండ, కైలాసగిరి, తాడేపల్లిగూడెంలోని ప్రకాశరావుపాలెం, పెనుకొండలోని శ్రీకృష్ణదేవరాయ కోట ఎకోపార్క్, కదిరిలోని బత్రేపల్లి వాటర్‌ఫాల్స్

వివరాలు 2లో..

## అందరూ కోర్టు ఆదేశాలు ఫాలో అవ్వాల్సిందే



వచ్చే నెల (సెప్టెంబర్) 7వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అట్టహాసం గా ప్రారంభంకా నున్నాయి. తెలంగాణ రాజధాని హైదరాబాద్?తో పాటు రాష్ట్రవ్యాప్తంగాపెద్ద ఎత్తున గణేష్ ఉత్సవాలు జరగనున్నాయి. ఇప్పటికే విగ్రహాల తయారీ పూర్తై అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు వినాయక మండపాల ఏర్పాటు సైతం స్టార్ట్ అయ్యింది.

వివరాలు 2లో..

## వరంగల్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి



వరంగల్ పట్టణాన్ని తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల ఆఫీసర్లతో వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్షించారు. ఏఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు.

# ఎన్-కన్వెన్షన్ నేలమట్టం

- మొదటి పేజీ తరువాయి

చెరువు పూర్తిస్థాయి నీటి మట్టం (ఎఫ్‌టీఎల్), బఫర్‌జోన్‌లో కలిపి 113 కట్టడాలున్నాయని అధికారులు గుర్తించారు. వాటిలో అతి పెద్ద నిర్మాణమైన ఎన్ కన్వెన్షన్‌తో కూల్చివేతలను ప్రారంభించారు. ఉదయం ఆరు గంటలకే రెండు బుల్డోజర్లు, నాలుగు జేసీబీలు, పది డీఆర్‌ఎఫ్ ట్రక్కులతో అధికారులు హైటెక్‌సిటీ సైబర్‌టవర్స్ కూడలికి చేరుకున్నారు.

**ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేస్తున్న జేసీబీలు**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో వంద మంది పోలీసులు బందోబస్తుకు వచ్చారు. వీరంతా 6.10 గంటలకు ఎన్-కన్వెన్షన్‌కు చేరుకున్నారు. గ్యాస్ సిలిండర్లు, కంప్యూటర్లను బయట పెట్టుకునేందుకు సిబ్బందికి కొంత సమయం ఇచ్చారు. తర్వాత వారిని ఎఫ్‌టీఎల్ వెలుపల ఉన్న కార్యాలయ భవనంలో ఉండాలని సూచించారు. ఆ ప్రాంతానికి చేరుకునే అన్ని రోడ్లకు బారికేడ్లు పెట్టి, ప్రైవేటు వ్యక్తులను లోపలికి అనుమతించకుండా ఎన్-కన్వెన్షన్‌లోని కట్టడాలను ఒక్కొక్కటిగా నేలమట్టం చేశారు. లోపల ఉన్న భారీ ఫంక్షన్ హాల్, కార్యాలయం గది పోర్టికో, ప్రహరీ, ఇతరత్రా నిర్మాణాల కూల్చివేత మధ్యాహ్నం 12.30 గంటలకు పూర్తయింది. అనంతరం కొన్ని జేసీబీలు, బుల్డోజర్లు హైటెక్స్ వైపున ఉన్న ఆక్రమణలవైపు వెళ్లగా.. ఓ జేసీబీ ఎన్-కన్వెన్షన్ కట్టడానికి సంబంధించిన ప్రహరీ కూల్చివేత చేపట్టింది. గార్డెన్, ఫంక్షన్‌హాల్ పొడవునా ఉన్న ప్రహరీని పునాదులతో పెకలిస్తున్న క్రమంలో.. కూల్చివేతపై హైకోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చిందన్న సమాచారం వచ్చింది. దీంతో అధికార యంత్రాంగం వెనుదిరిగింది.

**శనివారం మధ్యాహ్నానికి పూర్తిగా నేలమట్టం చుట్టూ కూల్చివేతలు**

తమ్మిడికుంట చెరువులోని ఎన్-కన్వెన్షన్‌తోపాటు చుట్టూ ఉన్న పలు ఇతర కట్టడాలనూ అధికారులు నేలమట్టం చేశారు. మెటల్ చార్మినార్ లోపలివైపున ఉన్న స్క్రాప్ గోదాములు, వర్క్‌షాపులు, నీటిని తోడి ట్యాంకర్లకు విక్రయించే షెడ్లు, ఇతరత్రా కలిపి 20కి పైగా నిర్మాణాలను కూల్చివేశారు. చెరువు వెనుకవైపు భారీగా పోగైన జీవ వ్యర్థాల మూటలను చూసి అధికారులు అవాక్కయ్యారు. గోశాల, క్రికెట్ నెట్లు, ఇతరత్రా నిర్మాణాలు, టీఎస్‌ఐఐసీ వైపు నుంచి చెరువులోకి చొచ్చుకొస్తున్న చెత్తకుప్పలు, నిర్మాణ వ్యర్థాల గుట్టల విషయంలోనూ చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

హైడ్రా విడుదల చేసిన తమ్మిడికుంట చెరువు శాటిలైట్ చిత్రం ఇది. ఇందులో ముదురు నీలిరంగు వలయం లోపల ఉన్నది ఎఫ్‌టీఎల్ పరిధి. దానికి, లేత నీలిరంగు వలయానికి మధ్యన ఉన్నది బఫర్‌జోన్ ప్రదేశం. ఎర్రరంగు వృత్తంలో చూపినది ఎన్-కన్వెన్షన్ నిర్మాణం

**అంగుళం కూడా ఆక్రమించలేదు: నాగార్జున**

ఎన్-కన్వెన్షన్ పట్టా భూమిలో నిర్మాణమైందని, చెరువును అంగుళం కూడా ఆక్రమించలేదని సినీ నటుడు నాగార్జున శనివారం 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. అధికారుల చర్యలు తమ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. "స్టే ఆర్డర్లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్-కన్వెన్షన్ కూల్చివేతలు చేపట్టడం బాధాకరం. కూల్చివేతకు గతంలో జారీ చేసిన నోటీసుపై కోర్టు స్టే ఉత్తర్వులిచ్చింది. వాటిని అధికారులు పట్టించుకోలేదు. తప్పుడు సమాచారంతో.. చట్టవిరుద్ధంగా చర్య తీసుకున్నారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చారు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా చేయడం సరికాదు. కోర్టు నాకు వ్యతిరేకంగా తీర్పునిస్తే.. నేనే భవనాలు కూల్చివేసుకునేవాడిని. అధికారుల చర్యల వల్ల.. మేం ఆక్రమణలకు పాల్పడ్డామని, అక్రమ కట్టడాలు చేపట్టామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముంది. ఆ అభిప్రాయాన్ని పోగొట్టాలన్నదే మా ప్రధాన ఉద్దేశం. అధికారులు తీసుకున్న చట్టవిరుద్ధ చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం" అని నాగార్జున తెలిపారు.

**అవన్నీ అక్రమ నిర్మాణాలే: హైడ్రా**

ఎన్-కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. 'ఎన్-కన్వెన్షన్ లీజుదారులుగా నాగార్జున, ప్రీతమ్‌రెడ్డి ఉన్నారు. దీన్ని చెరువులో కట్టారు. జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి కూల్చివేతలను చేపట్టాం' అని పేర్కొన్నారు.

"హెచ్‌ఎండీఏ 2014లో తమ్మిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లు గుర్తించి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్‌ను జారీచేసింది.

2014 నాటి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్-కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించగా.. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని కోర్టు ఆదేశించింది. దాని ప్రకారం అధికారులు మరోసారి ఎఫ్‌టీఎల్ సర్వే చేపట్టి 2017లో నివేదిక అందజేశారు. దానిపై సదరు సంస్థ మియాపూర్ అదనపు జిల్లా జడ్జి కోర్టులో వ్యాజ్యం వేయగా అది విచారణలో ఉంది. అంతే తప్ప.. ఈ వ్యవహారంపై ఏ న్యాయస్థానమూ ఇంతకుముందు స్టే ఇవ్వలేదు.

ఎన్-కన్వెన్షన్ సంస్థ అనధికారిక నిర్మాణంలో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ వ్యవస్థను, ప్రక్రియను తప్పుదోవ పట్టిస్తోంది.

కుంట వాస్తవ విస్తీర్ణం 29 ఎకరాల 24 గుంటలు. అందులోని 1 ఎకరం 12 గుంటల మేర ఎఫ్‌టీఎల్‌ను, 2 ఎకరాల 18 గుంటల బఫర్‌జోన్‌ను ఎన్-కన్వెన్షన్ నిర్మాణాలు ఆక్రమించాయి. వీటికి అనుమతులు లేవు. అక్రమ నిర్మాణాలను బీఆర్‌ఎస్ (బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద క్రమబద్ధీకరించుకునేందుకు యాజమాన్యం దరఖాస్తు చేసుకోగా.. అధికారులు తిరస్కరించారు.

మాదాపూర్, హైటెక్‌సిటీలో కురిసే వర్షపునీరంతా ఈ చెరువులోకే వెళ్లాల్సి ఉంటుంది. ఆక్రమణలతో చెరువు 50-60 శాతం కుంచించుకుపోయింది.

దాని వల్ల వరదనీరు రోడ్లపై నిలుస్తోంది. చెరువుకు వెలుపల ఉన్న పలు కాలనీలు నీట మునుగుతున్నాయి. అమాయకులు నష్టపోతున్నారు. వాటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, చట్టప్రకారం చర్యలు తీసుకున్నాం. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం హైకోర్టు స్టే ఉత్తర్వునిచ్చింది" అని రంగనాథ్ ప్రకటనలో వివరించారు.

# ఇక ఇసుక కొరత ఉండదు

- మొదటి పేజీ తరువాయి

నామమాత్రపు ఖర్చు తీసుకుంటారు. నదీ గర్భంలో పట్టా భూములు ఉండి, అందులో ఇసుక మేటలు ఉన్నవాళ్లు.. సమ్మతం తెలిపితే, వాటిలో ఇసుక తవ్వుతారు. వీటికి పర్యావరణ సంస్థ, కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ అనుమతుల అంశాన్ని ఆ జిల్లా గనులశాఖ చూసుకుంటుంది.

నది గర్భం బయట ఉండే పట్టా భూముల్లో ఇసుకను.. పట్టాదారు తవ్వి విక్రయించుకోవచ్చు. అయితే గనులశాఖ జారీచేసే ఆన్‌లైన్ పర్మిట్ల ద్వారా ఈ ఇసుక విక్రయించాలి. ఎంత ధరకు విక్రయించాలనేదీ కలెక్టర్ నేతృత్వంలో ఉండే జిల్లాస్థాయి ఇసుక కమిటీ నిర్ణయిస్తుంది. పట్టాదారు విక్రయించిన ఇసుకలో టన్నుకు రూ.88 చొప్పున సీనరేజ్ చెల్లించాలి. ఈ సొమ్ము ఆయా స్థానిక సంస్థల ఖాతాలకు వెళు ంది. వీటికి పట్టాదారుడే పర్యావరణ అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలికి ఫీజులు చెల్లించి, అనుమతులు తెచ్చుకోవాలి.

పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు ఈ నెల 28న జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం ఆమోదం తెలపనున్నట్లు తెలిసింది. తర్వాత తవ్వకాలు మొదలవుతాయని గనులశాఖ వర్గాలు చెబుతున్నాయి.

**11 నుంచి ఆన్‌లైన్ బుకింగ్**

ఇసుక అవసరమైనవాళ్లు ఆన్‌లైన్ ద్వారానే బుకింగ్ చేసుకునేలా గనులశాఖ పోర్టల్‌ను సిద్ధం చేస్తోంది. వచ్చే నెల 11 నుంచి దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సాధారణ వినియోగదారులు, బల్క్‌గా ఇసుక అవసరమైన గుత్తేదారులు, బిల్డర్లకు వేర్వేరుగా బుకింగ్ ఆప్షన్ కల్పించనున్నారు. సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సగటున 75-80 వేల టన్నుల ఇసుక వినియోగం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం సగటున నిత్యం 40వేల టన్నుల ఇసుక వినియోగదారులు తీసుకెళు న్నారు. వర్షాలు తగ్గాక.. నవంబరు, డిసెంబరు నుంచి ఇసుకకు డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెన్షన్ గ్యారంటీ

- మొదటి పేజీ తరువాయి

వర్తిస్తోంది. వీరందరూ యూపీఎస్ పరిధిలోకి రానున్నారు. ప్రస్తుతం ఎన్‌పీఎస్‌లో ఉద్యోగి జమచేసే చందా ఆధారంగా పెన్షన్ వస్తోంది. అంతకు ముందు చందాతో సంబంధం లేకుండా వేతనంలో 50శాతం వరకూ పెన్షన్ వచ్చేది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ యూపీఎస్ విధానానికి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత వివరాలను కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

ఎన్‌పీఎస్ చందాదారులంతా యూపీఎస్‌లోకి మారవచ్చు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి (2025 ఏప్రిల్ 1 నుంచి) యూపీఎస్ అమల్లోకి వస్తుంది.

23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్‌తో ప్రయోజనం చేకూరుతుందని, రాష్ట్ర ప్రభుత్వాలూ ఇందులో చేరాలని భావిస్తే 90 లక్షల మందికి లాభం కలుగుతుందని మంత్రి తెలిపారు.

**ఇదీ యూపీఎస్..**

50%.. పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న మూల వేతన (బేసిక్) సగటులో సగం పెన్షన్‌గా అందుతుంది.

25 ఏళ్లు.. సగం పెన్షన్‌గా అందుకోవాలంటే ఉండాల్సిన కనీస సర్వీసు.

60%.. పెన్షన్‌దారు మరణించాక వారి భాగస్వామికి పెన్షన్‌లో అందే శాతం.

రూ.10,000.. ఉద్యోగికి అందించే కనీస పెన్షన్.

10 ఏళ్లు.. పెన్షన్‌కు అర్హత సాధించాలంటే కావాల్సిన కనీస సర్వీసు.

**ఇతర ప్రయోజనాలు**

ద్రవ్యోల్బణ సూచీ లెక్క ఇదీ.. గ్యారంటీ పెన్షన్, గ్యారంటీ కుటుంబ పెన్షన్, గ్యారంటీ కనీస పెన్షన్‌కు కరవు పరిహారాన్ని (డియర్‌నెస్ రిలీఫ్- డీఆర్) పారిశ్రామిక కార్మికులకు వర్తింపజేసే అఖిల భారత వినియోగ ధరల సూచీ (ఏఐసీపీఐ-ఐడబ్ల్యూ) ఆధారంగా నిర్ణయిస్తారు.

10వ వంతు: గ్రాట్యుటీకి అదనంగా పదవీ విరమణ చేసిన రోజున ఏక మొత్తం చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇది నెల వేతన మొత్తంలో (వేతనం ం డీఏ) 10వ వంతును లెక్కగట్టి చెల్లిస్తారు. దీనికి ప్రతి 6 నెలల సర్వీసును ఒక యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ చెల్లింపునకు, పెన్షన్‌కు ఎటువంటి సంబంధం లేదు. దీనివల్ల పెన్షన్ తగ్గదు.

**కొత్తగా భారం పడదు**

ఉద్యోగులు కొత్తగా తీసుకొస్తున్న యూపీఎస్‌ను ఎంచుకుంటే అదనపు భారం పడదు. ప్రస్తుతమున్న 10శాతం చందానే చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ వాటా 14.5 శాతం నుంచి 18శాతానికి పెరుగుతుంది.

ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి యూపీఎస్ బకాయిలను చెల్లించడానికి రూ.800 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. తన వాటా పెంపు ద్వారా ప్రభుత్వం అదనంగా రూ.6,250 కోట్లను భరించాల్సి ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో చేరితే అదనపు భారాన్ని అవే భరించాల్సి ఉంటుంది.

**సోమనాథన్ సిఫార్సులతోనే..**

భాగస్వామ్య పెన్షన్ విధానంపై ఉద్యోగుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో గత ఏడాది కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా నియమితులైన టీవీ సోమనాథన్ నేతృత్వంలో ఒక కమిటీని ఆర్థికశాఖ ఏర్పాటు చేసింది. ఎన్‌పీఎస్‌లో చేయాల్సిన మార్పులపై సమీక్ష జరిపి సిఫార్సులు చేయాల్సిందిగా సూచించింది. మరోవైపు భాజపాయేతర పార్టీల పాలిత రాష్ట్రాల్లో భాగస్వామ్య పెన్షన్ విధానాన్ని ఎత్తేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమల్లోకి తెచ్చారు. ఈ నేపథ్యంలో అధ్యయనం జరిపిన సోమనాథన్ కమిటీ పలు సిఫార్సులు చేసింది.

యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుందని టీవీ సోమనాథన్ తెలిపారు. ఇది ఇప్పటికే పదవీ విరమణ చేసిన, 2025 మార్చి 31వ తేదీ నాటికి పదవీ విరమణ చేయబోయే ఉద్యోగులకు వర్తిస్తుందని వెల్లడించారు. ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి బకాయిలతో సహా చెల్లిస్తామని వివరించారు.

బయో ఈ3..: బయో టెక్నాలజీ రంగంలో అభివృద్ధి దిశగా పయనించేందుకు వీలుగా తీసుకొచ్చిన బయో ఈ3 (ఆర్థిక, పర్యావరణ, ఉద్యోగ కల్పన కోసం బయో టెక్నాలజీ) విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బయో టెక్నాలజీ రంగాల్లో పరిశోధన, అభివృద్ధికి ఈ విధానం దోహదపడనుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

విజ్ఞాన ధార: సైన్స్ అండ్ టెక్నాలజీ సామర్థ్యాలను పెంచుకోవడం, పరిశోధన, ఆవిష్కరణ, టెక్నాలజీ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రస్తుతమున్న 3 పథకాలను కలిపి విజ్ఞాన ధార పేరుతో తీసుకొస్తున్న కొత్త పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. . పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు, పరిశ్రమలు, స్టార్టప్‌లకు సంబంధించిన అన్ని స్థాయిల ఆవిష్కరణలను ప్రోత్సహించడం సాధ్యమవుతుందని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం (2021-22.. 2025-26) కాలంలో విజ్ఞాన ధారకు రూ.10,579 కోట్లను కేటాయించనున్నామని తెలిపారు.

# ఇప్పటికే క్షమాపణ చెప్పా.. కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

మహిళా కాంగ్రెస్ నేతలు యత్నించారు. కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కాంగ్రెస్ నేతలు. ఇదే సమయంలోనే అక్కడికి చేరుకున్న బీఆర్‌ఎస్ మహిళా నేతలు పోటీగా నినాదాలు చేయటంతో ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది.

# అందరూ కోర్టు ఆదేశాలు ఫాలో అవ్వాల్సిందే

వినాయక చవితికి మరో రెండు వారాల సమయం మాత్రమే ఉంటడంతో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్?కు సంబంధిత అధికారులతో పాటు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. నిర్దిష్ట ప్రదేశాల్లోనే గణేషుడి మండపాలు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా చూడాలని నిర్వహకులకు సూచించారు. మండపం ఏర్పాటుతో పాటు నిమజ్జనం వేళ కోర్టు ఆదేశాలు పాటించాలని చెప్పారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

నిమజ్జనానికి తగిన సంఖ్యలో క్రేన్లు ఏర్పాటు చేయాలని, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు చేపట్టాలని.. భారీ వాహనాలు సులువుగా వెళ్లేందుకు చెట్లు కత్తిరించడం వంటి పనులు చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా పూరించాలని ఉత్సవ సమితిలకు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పకడ్బందీ ప్రణాళికతో వినాయక ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు.

# ఎన్ కన్వెన్షన్‌కు ఎలాంటి అనుమతులు లేవు

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. తుమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ కూడా ఒకటి అన్నారు. ఈ నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేశామన్నారు. తుమ్మిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలోని అక్రమ నిర్మాణాలను అన్నింటినీ కూల్చివేసినట్లు తెలిపారు. హైడ్రా,

జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కలిసి కూల్చివేసినట్లు వెల్లడించారు. చెరువులోని ఎఫ్‌టీఎల్‌లో ఒక ఎకరా 12 గుంటల్లో... అలాగే బఫర్ జోన్‌లోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఈ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ నుంచి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవన్నారు. గతంలో అనుమతుల కోసం ప్రయత్నించినప్పటికీ... అనుమతులు రాలేదన్నారు.

**హైకోర్టు స్టే ఇచ్చిందనేది అవాస్తవం: హైడ్రా**

ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై గతంలో హైకోర్టు స్టే ఇచ్చిందని చెబుతున్నారని, కానీ అలాంటి స్టే ఏదీ లేదని హైడ్రా స్పష్టం చేసింది. స్టే ఇచ్చిందని చెప్పడం పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. ఈరోజు మాత్రం కోర్టు స్టే ఇచ్చిందని, కోర్టు తీర్పును పాటిస్తామని తెలిపింది. చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినందునే కూల్చేసినట్లు తెలిపింది. తమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోవడానికి ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం గతంలో చాలా ప్రయత్నాలు చేసినట్లు వెల్లడించింది. కానీ ఆ విజ్ఞప్తులు తిరస్కరణకు గురయ్యాయని తెలిపింది. తాము చట్ట ప్రకారమే కూల్చివేతలు చేపట్టామని హైడ్రా స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎన్ కన్వెన్షన్ జీరోగా మారిందని పేర్కొంది.

# 38,000 చెరువులకు మహర్దశ

- మొదటి పేజీ తరువాయి

జలాలతో నింపేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రచిస్తున్నారు.

నదులు, రిజర్వాయర్లతో అనుసంధానం రాష్ట్రవ్యాప్తంగా 38,445 చిన్న చెరువులుండగా, వీటిలో నీటి నిల్వ సామర్థ్యం 206.22 టీఎంసీలు. ఈ చెరువుల కింద సాగయ్యే ఆయకట్టు 25.60 లక్షల ఎకరాలు. ఈ ఏడాది ఆగస్టు ముగియవచ్చినా, రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసినా ఈ చెరువులన్నీ పూర్తిగా నిండలేదు. వీటిలో 76.54 టీఎంసీల నీళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మొత్తం నిల్వ సామర్థ్యంలో ఇది 37.12 శాతం మాత్రమే. ఈ పరిస్థితుల్లో చెరువులన్నీ నింపగలిగితే, వాటి పరిధిలోని ఆయకట్టు సాగుకు ఢోకా ఉండదని, సమీపంలో భూగర్భ జలాలు పెరుగుతాయని, పచ్చదనం విస్తరిస్తుందని ప్రభుత్వం యోచిస్తోంది. చెరువులు నింపేందుకు అధికారులు భిన్న మార్గాలను ప్రతిపాదిస్తున్నారు.

రాష్ట్రంలో 108 భారీ, మధ్య తరహా ప్రాజెక్టులుండగా, వీటి నుంచి సాగు, తాగునీటి సరఫరాకు ప్రత్యేకంగా కాలువల వ్యవస్థ ఉంది. ఈ కాలువల నుంచే నీటిని మళ్లించి సమీప చెరువులను నింపాలన్నది ప్రణాళిక.

చెరువుకు సమీపంలో 5 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ప్రధాన కాలువలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి, అక్కడి నుంచి చెరువు వరకు పిల్ల కాలువలు తవ్వాలి. గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించాలి.

## నగర వనాల అభివృద్ధికి రూ.15.4 కోట్లు

- మొదటి పేజీ తరువాయి

ఎకోపార్క్, పలాసలోని కాశీబుగ్గ, విశాఖలోని ఈస్టర్న్ ఘాట్ బయోడైవర్సిటీ సెంటర్లలో నగరవనాల్ని అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులతో పవన్ చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 వనాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, రాబోయే 100 రోజుల్లో 30 నగరవనాల పనులు పూర్తికావస్తాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలో పచ్చదనం సుమారు 50% ఉండాలని, ఇందుకు నగర వనాల అభివృద్ధిపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు.

**వేడుకలా వనమహోత్సవం**

ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వనమహోత్సవంలో ప్రజలు పెద్దయెత్తున పాల్గొని విజయవంతం చేయాలని పవన్ పిలుపునిచ్చారు. ఇందులో యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేడుకలా చేయాలని, ప్రభుత్వశాఖలతో పాటు అన్ని విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఇతర సంస్థల వారు ఇందులో పాలుపంచుకునేలా చేయాలని అధికారులకు పవన్‌కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# పరిశ్రమల్లో ప్రమాదాల్ని నివారించాలి

- మొదటి పేజీ తరువాయి

సమాచారాన్ని చెప్పలేని పరిస్థితిలో ఏపీఐఐసీ ఉందని అన్నారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో పైప్‌లైన్లు సరిగా లేవని నివేదిక ఇచ్చినా, వాటిని సరిచేశారో లేదో అధికారులు చూడకపోవడమే ఇంత పెద్ద ప్రమాదానికి దారితీసిందని చెప్పారు. రియాక్టర్లలో చాలా వరకు కాలం చెల్లినవే ఉన్నాయని, పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగే సమయంలో మేలుకొలిపేలా అలార్మింగ్ వ్యవస్థలు లేవని పేర్కొన్నారు. కోట్ల వ్యయంతో పరిశ్రమలు పెడుతున్న పారిశ్రామికవేత్తలు రూ.లక్షల్లో ఖర్చయ్యే రక్షణ పరికరాలను పనిచేసే వారికి ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. ప్రమాదాల నివారణకు జిల్లా పరిశ్రమల ప్రమాదాల నివారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేశ్‌బాబు, బండారు సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి పుస్తె మట్టెలు చీర అందజేసిన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్.



సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 25 రిపోటర్ ( కొండి శ్రీనివాస్)చేగుంట మండల కేంద్రంలోని చేగుంట గ్రామానికి చెందిన తిరుపతి పద్మ-బాలయ్య కూతురు అఖిల వివాహానికి పుస్తె మట్టెలు చీర అందజేసిన .చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్.
ఈ కార్యక్రమంలో నల్ల పోచయ్య,నర్సింలు, సత్య నారాయణ,కుమ్మరి కుమార్,ఎల్లం,స్వామి,శ్రీనివాస్,
యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటా చెల్లించాలి.

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొండాపురం సిహెచ్ పి ప్రధాన అధికారి వాంకుడోత్ మదన్ నాయక్ కి వినతిపత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,
2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ అర్జించిన లాభాలలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పది శాతం వాటా చెల్లించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో శనివారం మణుగూరు ఏరియా కొండాపురం సి హెచ్ పి ప్రధాన అధికారి వాంకుడోత్ మదన్ నాయక్ కి కాంట్రాక్ట్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఏరియా అధ్యక్షులు మంగీలాల్ కార్మికులనుద్దేశించి మాట్లాడారు. పర్మినెంట్ కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల ఆర్థిక పరిస్థితిని గమనించి లాభాలలో కాంట్రాక్ట్ కార్మికులను కూడా భాగస్వామ్యం కల్పించడం సముచితంగా ఉంటుంది అన్నారు. ఆదిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సిఎండి బలరాం ఆలోచించాలని కోరారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ప్రమాద బీమా 30 లక్షల రూపాయలు స్కీమ్ అమలకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వాళ్లతో ఒప్పందం చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇతర జాతీయ బ్యాంకు అధికారులతో కూడా చర్చలు జరిపి ఆయా బ్యాంకుల వారితో కూడా 30 లక్షలకు మించి ప్రమాద బీమా పథకం ఒప్పందం చేయాలని కోరారు. అమలులో ఉన్న ప్రమాద బీమా కు లో కాంట్రాక్ట్ వర్కర్ల సంతకాలకు సంబంధించి సాంకేతిక సమస్య ఎదురవుతొందని దీనిపై హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అధికారుల తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సింగరేణి అధికారులను కోరారు. దీంతోపాటు అతి తక్కువ జీతాలతో ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు లేదా జీవో నెంబర్ 22 అన్న ఏదో ఒకటి అమలు చేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలు చేయాలని ఎండిని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు జి సంజీవరావు, తోడేటి భద్రరావు, పి వెంకటేశ్వర్లు, టి లక్ష్మీనారాయణ, బి నాగేష్,వై వెంకన్న,ఆర్ లింగయ్య, డి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలి.

- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24, హైదరాబాదులోని బాలానగర్ లో ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1 న రెండు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీల లో ప్రతి ఒక్కరూ పార్టిసిపేట్ చేసి ఈ పోటీలను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అందరూ జిమ్ కోచ్ లకు మరియు జిమ్ ప్రొప్రైటర్స్ కి తెలియజేయునది ఏమనగా మీ జిమ్ లో ఈ పోటీలో పాల్గొనడానికి ఆసక్తి కనబరిచి నటువంటి క్రీడాకారులను 26వ తేదీ లోపు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి కి పూర్తి వివరాలను పంపగలరు. ఈ పోటీలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు అక్టోబర్ నెలలో గోవాలో జరిగే నేషనల్ బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక చేయబడతారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. మరిన్ని వివరములకు జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి 9966588688 నెంబర్కు సంప్రదించగలరని కోరారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి.

- **అప్పులు ఇచ్చేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో ఎందుకు**
- **రుణమాఫీ కాలయాపన చేయడం కోసం దరఖాస్తులు స్వీకరణ.**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు య లమంచి వంశీకృష్ణ.**
- **తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చర్ల లో రైతులు ధర్నా.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,చర్ల : రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 60 శాతం రైతులకు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఏర్పడింది అని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహాణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటు కు జమ చేయాలని, బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ
శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చర్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి తహసిల్దార్ పి. శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 46 శాతం రైతులకు మాత్రమే ఇప్పటి వరకు రుణమాఫీ జరిగింది అని మిగితా 55 మంది రైతులు చేతుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు పాస్ పుస్తకాలు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికలు, బ్యాంకులు చుట్టూ డెంగీ, చికెన్ గున్యా, వైరల్ ఇన్ఫెక్షన్ జ్వరాలు తో నడవలేని స్థితిలో తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు రోజు కో ప్రకటన చేస్తూ రైతులను మరింత గందరగోళం చేస్తున్నారని, వ్యవసాయ శాఖ 31 రకాల సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసి బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పహణినకల మీ పహణి ద్వారా బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు , మండల కమిటీ సభ్యులు కారం నరేష్, దొడ్డి హరినాగ వర్మ, మాజీ ఎంపిటిసి రామారావు పెద్ద ఎత్తున రైతు క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పేద కుటుంబలకు సహాయం.చేసిన ప్రేమ పూర్ణుడు.అయిత పరంజ్యోతి



సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 25 రిపోటర్ ( కొండి శ్రీనివాస్)మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రములో గడ్డ మీది లక్ష్మి, ఎర్ర పెద్ద లచ్చవ్వ,ఎర్ర దుర్గయ్య, వీరు మరణించిన విషయం తెలుసుకొని చేగుంట నివాసి ప్రముఖ సంఘసేవ యువకుడు ఆపద్బాంధవుడు అయిత పరంజ్యోతి అ ముడు కుటుంబాలకు ఒక్కరికీ ఒక క్వింటల్ బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు , తాను మాట్లాడుతూ పట్టణ కేంద్రం లో ప్రతి పెదవారికి తన వంతు సాయ సహకారాలు,అందించడానికి నేను ఎల్లప్పుడూ ముందుంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి, చిట్టబోయిన వెంకటేశం, సిద్ధిరములు, వంజరి రవి,సోమ సత్యనారాయణ, కట్ట శ్రీనివాస్, అహిత రఘరరాములు,,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ట్రైకార్ చైర్మన్ తేజవత్ బెల్లయ్య నాయక్ ని సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24, తెలంగాణ టైగర్ చైర్మన్ గా ఎన్నికైన తర్వాత తొలి సారిగా భద్రాచలం ఐటిడీకి విచ్చేసిన తేజావత్ బెల్లయ్య నాయక్ ని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఐటీడీఏ ట్రైకర్ సమావేశాని కి విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ని, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని.కూడా మండల అధ్యక్షులు శాలువాతో సన్మానించారు.
బెల్లయ్య నాయక్ ని సన్మానించిన వారిలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, జిల్లా ఎస్టిసెల్ ఉపాధ్యక్షుడు సోడి చలపతి, జిల్లా సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు కనుబుద్ది దేవా,సందీప్ రెడ్డి, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు భజన సతీష్,సందీప్, భజన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా మహాసభను జయప్రదం చేయాలి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాచలంలో పట్టణ కమిటీ సమావేశం జరిగింది . నాదెల లీలావతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ సెప్టెంబర్ 12 వ తారీఖున అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా మహాసభలు భద్రాచలంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలు జయప్రదం చేయాలని మహిళలందరికీ పిలుపు నిచ్చారు. మహిళలపై అత్యాచారాలు ,హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి వీటి అన్నిటి మీద మహిళలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారు . చేస్తున్నప్పటికీ ఈ హత్యలు, అత్యాచారాలు ఆగే పరిస్థితి కనిపించడం లేదు. ఈ మహాసభలో మహిళ చట్టాలపై పెద్ద ఎత్తున నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుంది .మహిళలు పైన జరిగే అగత్యాలకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని, చట్టాలు అమలు చేసే దానిలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ ,జి జీవన్ జ్యోతి, మచ్చా రమ, జి రాధా ,ఎం సుబ్బలక్ష్మి, గౌతమి ఏ జే , వి పుణ్యవతి,వీరితోపాటు టౌన్ కమిటీ సభ్యులు కే రమణ, ఎస్ కే చోటమ్మ ,పి లక్ష్మీకాంత,డి నాగలక్ష్మి ,ఎం లింగమ్మ, గణపతమ్మ, సరోజిని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.వేంసూరు మండల పరిధిలోని కొండిగట్ల గ్రామంలో గల మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శనివారం పర్యటించి ఆకస్మిక తనిఖీ చేశారు.ఉపాధ్యాయుల హాజరు పట్టిక,విద్యార్థులకు అందిస్తున్న బోధన,మధ్యాహ్న భోజన పదార్థాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని లేకుంటే సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చంద్రశేఖరరెడ్డి,అట్లూరి సత్యనారాయణరెడ్డి,కుక్కపల్లి శ్రీను,జమ్ముల కోటిస్వామి,వేల్పుల ప్రసాద్, ఎస్ఐ వీర ప్రసాద్ లు పాల్గొన్నారు.

## చేగుంట బ్రిలియంట్ ప్రవేట్ పాఠశాలలో.అడ్వాన్స్ గా కృష్ణఅష్టమి.ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో





సి.కె న్యూస్ చేగుంట ఆగస్టు 25 రిపోర్టర్ (కొండి శ్రీనివాస్ )చేగుంట మండల్ పట్టణ కేంద్రంలో శనివారం 24.08.2024 నాడు బ్రిలియంట్ స్కూల్లో ముందస్తు శ్రీ కృష్ణ జ్మాష్టమి వేడుకలు కరస్పాండెంట్/ప్రిన్సిపాల్ డి.కృష్ణకుమార్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించి చిన్నారులతో. కృష్ణుడు గోపికల. వేషాలతో రంగ రంగ వైభ వంగా.ఆటపాట కోలాటాలతో. ఉత్తేజపరిచారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ సురేష్ అండ్ అరిఫ్ పేరెంట్స్ మరియు పాఠశాల
ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు.విద్యార్థులు విద్యార్థురాలు..పాల్గొనడం జరిగింది.

## పోలంపల్లీ సర్కార్ పాఠశాలలో.కృష్ట అస్టిమి.వేడుకలు. ఘనంగా





సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 25.( కొండి శ్రీనివాస్)
చేగుంట మండల్ పోలంపల్లీ ప్రాథమిక పాఠశాల లో శనివారం 24.08.2024 నాడు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణుని గోపికల దేశాలతో. అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు .డి శ్రీనివాస్ .ఉపాధ్యాయురాలు సంతోషి రాణి . బాలికలు బాలురు పాల్గొన్నారు


# కేజీబీవీ, జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించండి.

- కేజీబీవీలో నాసిరకం భోజనం అందిస్తున్న ఎస్ ఓ పై చర్యలు తీసుకోవాలి.
- జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ అధ్యాపక పోస్టును భర్తీ చేయాలి.
- జూనియర్ కళాశాలలోని అన్ని గదులలో కరెంటు సౌకర్యం అందించాలి.
- జూనియర్ కళాశాల బిల్డింగ్ మరమ్మతులు చేయించాలి.
- నూతన ఎస్ఎఫ్ఐ జూనియర్ కాలేజీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఉదయ్ కుమార్, అరుణ్ లు ఎన్నికయ్యారు.
- ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,** స్థానిక టేకులపల్లి జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం కళాశాలలోని ముఖ్యమైన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న కామర్స్ అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. కళాశాలలోని అన్ని గదులలో విద్యార్థులకు కరెంటు సౌకర్యం కల్పించాలన్నారు. కళాశాలలోని గదులలో ఫ్యాన్లు,లైట్లు, కనీస సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలోని అన్ని గదుల్లో ఫ్యాన్లు,లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలోని విద్యార్థులకు కనీసం మినరల్ వాటర్ సదుపాయం లేదన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించుకుండా విద్యార్థులకు ప్రభుత్వ విద్యను అందించడంలో మొండి చేయి చూపెడుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే కాలేజీలో నెలకొన్న సమస్యల పరిష్కరణ చేసే దానికోసం కళాశాలలో నూతన ఎస్ఎఫ్ఐ కమిటీని ఏర్పాటు చేశారు. కళాశాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఉదయ్ కుమార్, అరుణ్ మరో 20 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. స్థానిక టేకులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆకస్మికం గా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం విద్యార్థుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారన్నారు. కేజీబీవీ లో కోతులు సంచరిస్తూ విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు. మెనూలో ఉన్న భోజనం పెట్టడం లేదన్నారు. విద్యార్థులకు కోడిగుడ్లు, అరటి పండ్లు రెగ్యులర్గా ఇవ్వడం లేదన్నారు. విద్యార్థులు తక్కువ మంది ఉన్నారు అనే కారణంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు క్లాసులు రెగ్యులర్గా నిర్వహించడం లేదన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, రెగ్యులర్ క్లాసులు నిర్వహించ కుండా కేజీబీవీ లో సౌకర్యాలు కల్పించకుండా గాలికి వదిలేసారన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, విద్యను అందించకుండా పూర్తిగా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ నిర్వాహకులు ఎస్ఓ మేడం మీద అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, కళాశాల కమిటీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు ...

## భద్రాద్రి రాముడు దర్శించుకున్న ట్రై కార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,**తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్, ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ బృందం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

శనివారం తెలంగాణ అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య తో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన బృందానికి దేవస్థానం ఈవో రమాదేవి మరియు అర్చక స్వాములు మేళ తాళాల తో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు.

ఈ కార్యక్రమంలో ట్రై కార్ జిఎం శంకర్రావు, అడిషనల్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఎస్ ఓ భాస్కర్ ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆధారిత జీవన సంస్కృతి నిర్మించాలి

- విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల






**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 24,** ప్రకృతి ఆధారిత మానవ జీవన సంస్కృతిని నిర్మించుకోవాలని విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల విద్యార్థులకు పిలుపునిచ్చారు.

శనివారం నాడు గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రకృతిలో మానవుల పాత్ర అనే అంశంపై విశ్వ సమాజం ఆధ్వర్యంలో వేరువేరుగా ఏర్పాటు చేసిన సెమినార్లలో విశ్వ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రకృతిలో అన్ని జీవరాసులు ప్రకృతి నియమాలకు కట్టుబడి జీవిస్తుండగా మానవులు మాత్రం ప్రకృతి నియమాలకు విరుద్ధంగా అత్యాశతో కూడిన కోరికలతో అభివృద్ధి పేరిట విధ్వంసం సృష్టిస్తున్నారని అన్నారు. ఈనెల 25న ఆదివారం నాడు గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘంలో విశ్వ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించనున్న విశ్వ సమాజం అవగాహన సదస్సును జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం కో కన్వీనర్ గిన్నారపు మురళి తారక రామారావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. డి .రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఐ. వి. రాజకుమారి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎస్కే అజిత్, డి చార్లి, అదర్శా రాణి, డా. సుందరయ్య, డా. రామ్మోహన రావు, డా. నాగుర్, ఎండీ రషీద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు చాంప్ల, లక్మ లాల్, సిహెచ్. సత్యనారాయణ, వేముల రవీందర్, గొడుగు సోమన్న, టీ నాగేశ్వరరావు, డా.యు శ్రీనివాస్, జి రాంబాబు, జి సుజాత, స్రవంతి, సంధ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ విమల, అంబేద్కర్, రాజశేఖర్, సత్యనారాయణ, ముత్తయ్య, సిద్దు, శ్రీకాంత్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తల్లిదండ్రుల మన్ననలు పొందిన ఉపాధ్యాయులు గౌరవించబడతారు.

- విద్యా ప్రోత్సాహ నిధికి 50,000 విరాళం అందజేత.
- చలంచర్ల వెంకటేశ్వరావు
- మండల విద్యాశాఖ అధికారి.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు పనితీరు ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలను పొందడం ద్వారా గౌరవించబడతారని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి చలంచర్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ప్రధానోపాధ్యాయులు చిత్తలూరు ప్రసాద్ అధ్యక్షతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సత్తుపల్లి నందు పనిచేసి బదిలీపై వెళ్లిన పవన్, నరసింహారావు, లాల్ అహ్మదులను మండల విద్యాశాఖ అధికారి, మండల నోడల్ అధికారి ఎన్. రాజేశ్వరరావు ఘనంగా సన్మానించారు. వారి పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి ప్రసాద్ , డిఆర్పి చెన్నకేశవరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,అమ్మఆదర్శ కమిటీ చైర్మన్ నాగ సుధా, తల్లిదండ్రులు సుకూర్, ఆశ, నాగలక్ష్మి, సుమలత, ఏసు మణి, పాఠశాల ఉపాధ్యాయు లు నాగమణి, సరిత, రాణి కుమారి, ఉమా, మాజిద్ తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

బదిలీపై, పదోన్నతి పై పాత సెంటర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాల విద్యా ప్రోత్సాహ నిధికి 50,000 విరాళం చలంచర్ల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు చిత్తలూరి ప్రసాదుకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన జిల్లాస్థాయి యోగసన పోటీలు





**సీ కే న్యూస్ ఆగస్టు 25 రిపోర్టర్ కొంది శ్రీనివాస్:** చేగుంట లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో జిల్లా నలుమూలల నుండి 183 మంది క్రీడాకారులు క్రీడాకారినిలు పాల్గొనగా అందులో నుండి అతుత్తమ ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేసినట్టు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కర్ణం గణేష్ రవికుమార్,భుజగేందర్ రెడ్డి తెలిపారు.సబ్ జూనియర్ బాలికల ట్రెడిషనల్ యోగ విభాగంలో 1,శైలజ మోడల్ స్కూల్ టేక్మాల్ 2,నవిత రెసిడెన్షియల్ స్కూల్ మెదక్ 3,రిత్విక రాచపల్లి ఎంపికవ్వగా ఆర్టిస్టిక్ యోగా పెయిర్ విభాగంలో నికిత,వర్ష,సింగల్ విభాగంలో నికిత ఎంపికయ్యారు.రితమిక్ పెయిర్ విభాగం లో రాణికుమారి, స్వాతి చేగుంట ఎంపికయ్యారు.

సబ్ జూనియర్ బాలుర ట్రెడిషనల్ విభాగంలో 1,మణికంఠ టేక్మాల్,2,శ్రీరామ్ నాయక్ తూప్రాన్,3,రంజిత్ కుమార్ టేక్మాల్ ఎంపికవ్వగా ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో నవదీప్,జస్వంత్,రిథమిక్ పెయిర్ విభాగంలో పవన్ సాయి,రేవంత్ ఎంపికయ్యారు.

జూనియర్ బాలికల ట్రెడిషనల్ విభాగంలో 1,స్వర్ణలత సోషియల్ వెల్ఫేర్ మెదక్2,మన్షో 3,నికిత గర్ల్స్ రెసిడెంషల్ స్కూల్ మెదక్ ఎంపికవ్వగా,ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో పూజ,శిరీష ఎంపికయ్యారు.

జూనియర్ బాలుర ట్రెడిషనల్ యోగ విభాగం లో 1,మనితేజ,2,మహేష్3,రాజమల్లు ఎంపికవ్వగా ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో యుగేందర్,సాయి క్రిష్ణ చేగుంట ఎంపికయ్యారు

సీనియర్ బాలికల ట్రెడిషనల్ విభాగం లో 1,మమత 2, వనజ3,నికిత ట్రైబల్ డిగ్రీ కాలేజ్ మెదక్ ఎంపికవ్వగా,ఆర్టిస్టిక్ పెయిర్ విభాగం లో అరుణ,శిరీష ఎంపికవ్వగా సింగల్ విభాగం లో కవిత ట్రైబల్ డిగ్రీ కాలేజ్ మెదక్ ఎంపికయ్యారు.

బాలుర ట్రెడిషనల్ విభాగం లో 1,కార్తిక్,2,కృష్ణ,ఆశీర్వాద్ ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి, జిల్లా యోగసన స్పోర్ట్స్ కోశాధికారి సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సింలు ప్రపంచ నంబర్ వన్ రెఫరీ శ్రీదేవి,పి.ఈ.టి లు శ్యామ్,అల్లి నరేష్,కర్ణం మల్లీశ్వరి, ప్రీతి,మమత,బాలరాజ్,ప్రవీణ్,నవీన్,మనోహర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసి- 2 క్యాంటీన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన ఏరియా డిజిఎం ఎస్. రమేష్.

**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,** మణుగూరు ఆకస్మిక పర్యటన భాగంగా పీ కే ఓసి సెక్షన్ -2 క్యాంటీన్ సందర్శించడం, కార్మికుల అభ్యర్థన మేరకు మధ్యాహ్నం భోజనంలో పెరుగు కూడా జోడించాలని ఆదేశాల నేపథ్యంలో ఏరియా డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి సలగల రమేష్ శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా క్యాంటీన్ సందర్శించారు. మధ్యాహ్న భోజనం శుభ్రత నాణ్యత కు సంబంధించి తనిఖీ నిర్వహించారు భోజన విరామ సమయంలో కార్మికులతో కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ మాట్లాడుతూ.. చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ బలరాం, ఆదేశాలు అమలులో ఏమన్నా లోపాలు ఉన్నాయా క్యాంటీన్ లో ఆహారం మరియు అల్పాహారం విషయంలో అన్ని అంశాలను పరిశీలించామని, ఖర్చుకు వెనుకాడకుండా సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అట్టి ఫలాలు పూర్తిస్థాయిలో కార్మికులకు అందజేయాల్సిన బాధ్యత సంక్షేమ విభాగంపై ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస రావు , పీకే ఓసీ సంక్షేమ అధికారి ఓంకారి బాపు (సీనియర్ పిఓ), క్యాంటీన్ ఉద్యోగులు సురేష్, నవీన్, సిబ్బంది, పికేఓసి-2 ఉద్యోగులు, తదిరతులు పాల్గొన్నారు.

## కళాశాల నూతన భవనములకు శంకుస్థాపన.

- భూమి పూజ చేసిన ,రాజ్యసభ సభ్యులు బండి.పార్థసారథిరెడ్డి.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**

స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, విపాసిన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి సంయుక్తాద్వార్యంలో నూతనముగా ఏర్పాటు చేసినటువంటి హెటిరో ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్(బి ఫార్మసీ)కళాశాలకు అనుమతులు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా .రవికుమార్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా .రవికుమార్ మాట్లాడుతూ ఇప్పటికే తమకు కావలసిన ఫార్మా పరికరాలు, రసాయనాలు, లిక్విడ్స్ మరియు సిబ్బందిని సమకూర్చడం జరిగిందని అయితే శుక్రువారం నాడు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఓరియెంటేషన్ డే ప్రోగ్రాం , గ్రాడ్యుయేషన్ డే పురస్కరించుకొని విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బండి.పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో తొమ్మిది కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన నూతన భవనముల కు శంకుస్థాపన చేయటం జరిగింది.

ఈ సందర్భంగా పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ తమ హెటిరో ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించడంతో పాటు కావలసిన వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని తమ నాలుగు సంవత్సరాల కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన తమ విద్యార్థినీ, విద్యార్థులకు ఉద్యోగ కల్పన చేయుటకు తమ సంస్థలు అయినటువంటి హెటిరో గ్రూప్ అఫ్ కంపెనీస్ ఎప్పుడు సిద్ధంగా ఉంటాయని తెలియజేశారు.

తమ కళాశాల నందు బీ ఫార్మసీ కోర్స్ నాలుగు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసిన వెంటనే 100% ఉద్యోగాలు కల్పించాలని ఉద్దేశంతో తమ బీ ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు, మరియు ఫ్యాకల్టీ మెంబర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## యూనివర్సల్ మెంటార్స్ అసోసియేషన్ అవార్డులు.




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**న్యూఢిల్లీకి చెందిన యూనివర్సల్ మెంటార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా అవార్డులు అందజేశారు.

శనివారం హైదరాబాద్ పార్క్ ఫైవ్ స్టార్ హోటల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ప్రైవేట్ పాఠశాలల హెడ్మాస్టర్లకు అవార్డులు దక్కాయి.

అవార్డులు పొందిన వారిలో సత్తుపల్లికి చెందిన మదర్ తెరిసా టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ నాయుడు వెంకటేశ్వరరావు , విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, ముదిగొండ మండలం గోకినేపల్లి గీతాంజలి పాఠశాల ప్రిన్సిపల్ ఎలిసెట్టి నాసరయ్య ఉన్నారు.

ప్రస్తుత పరిస్థితుల కనుగుణంగా, విద్యార్థుల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో అనుసరించాల్సిన నూతన పద్ధతులు , సాంకేతిక నైపుణ్యం, సమర్థవంతంగా పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల్లో సృజనాత్మకత, జ్ఞాపకశక్తి పెంపొందించే విధానం తదితర అంశాల గురించి ప్రైవేట్ పాఠశాలల నిర్వహకులకు తెలుగు రాష్ట్రాల స్థాయి అవగాహన సదస్సు జరిగింది.

యువర్ సెల్ మెంటార్స్ అసోసియేషన్ సీఈవో సందీప్ గులాటి, అశుతోష్ దుబే, ప్రైవేట్ పాఠశాలల సంఘ రాష్ట్ర అధ్యక్షులు కాదు మధుసూదన్ తదితర విద్యావేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో దోపిడీ, నిర్లక్ష్యం లాంటివి ఉపేక్షించేది లేదు.

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .





**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** వెంసూర్ మండల పరిధిలోని కొండ్రుగట్ల గ్రామం లో అంగన్వాడీ కేంద్రాన్ని , పల్లె దవాఖానా ను శనివారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తనిఖీ నిర్వహించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలి వాటితో పాటుగా ఆటలు ఆడించాలి అని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్లక్ష్యం, దోపిడీ ని సహించేది లేదు అని హెచ్చరించారు. ఈ క్రమంలోనే గ్రామం లోనీ పల్లె దవఖానా ను పరిలించి ప్రస్తుత ఆరోగ్య, అనారోగ్య వివరాలు తెలుసుకొని పల్లె దవఖానా సిబ్బంది కీ పలు సూచనలు తెలియజేసినరు.

# మాజీ మంత్రి అండతో ప్రభుత్వానికి టోకరా...

శివసాయి రైస్‌మిల్లుపై రెవెన్యూ అధికారుల దాడులు..
3.57కోట్లకు పైగా బకాయిలు..
మిల్లు యజమాని వెంకట్రామిరెడ్డి ఇంట్లో సోదాలు...
ఇంటి సామాన్లు జప్తు చేసిన రెవెన్యూ అధికారులు



పెబ్బేరు ఆగస్టు24 (సి కె న్యూస్)అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మా బావ అని అధికారులతో చెప్పుకుంటూ కస్టం మిల్లింగ్ కోసం తీసుకున్న ధాన్యాన్ని మూడు సీజన్లుగా బియ్యం ఇవ్వకుండా పెద్దమొత్తంలో ప్రభుత్వానికి పెద్ద టోకరానే పెట్టాడు ఓ ప్రబుద్ధుడు ఇతగాడు నడుపుతున్న రైస్ మిల్లు గతంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారిదే కావడం విశేషం.వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని శివసాయి రైస్‌మిల్లు యజమాని జనుంపల్లి గ్రామానికి చెందిన వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదైంది. కస్టం మిల్లింగ్ కోసం తీసుకున్న ధాన్యాన్ని మూడు సీజన్లుగా బియ్యం ఇవ్వకుండా పెద్దమొత్తంలో ప్రభుత్వానికి బకాయి పడ్డాడు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో రెవెన్యూ అధికారులు శనివారం మిల్లులో మరియు యజమాని ఇంట్లో తనిఖీలు నిర్వహించారు.మొదట మిల్లు యజమానిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఈయన గారి అవలీలలు అంతా ఇంతా కాదు.. చేసేది అవినీతి, దొంగ బియ్యం దందా...గత ప్రభుత్వంలో మిల్లులో అవినీతి జరిగింది అని ఎవరైనా పోతే మంత్రి మా బావ ఫోన్ చేయమంటావా అని బెదిరించేవాడని పలువురు చెబుతున్నారు. మంత్రిగారి అండదండలతో కొన్ని కోట్లకు పడగెత్తాడు.ఏకంగా ప్రభుత్వానికే నాలుగు కోట్లకు పైగా బకాయి పెట్టాడు.2021%-%22 సంవత్సరానికి సంబంధించి ఆయన నుంచి రావాల్సిన రూ.3కోట్ల 57లక్షల 22వేల 693 రూపాయలు ధాన్యం డబ్బులు ప్రభుత్వానికి కట్టాల్సి ఉండగా..జనుంపల్లి గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి సామాన్లు జప్తు చేయాలని పానగల్ తహసీల్దార్ లక్ష్మి, డీటీ లక్ష్మీకాంత్?, ఆర్?ఐ రాఘవేంద్ర విచారణ చేపట్టారు.దీంతో ఆ మిల్లు యజమాని ఇల్లు మూసుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆయనను సముదాయించి బయటకు తీసుకువచ్చారు.ప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యంలో ఆయన ప్రభుత్వానికి ఇచ్చిన బియ్యం పోనూ సుమారు రూ.3కోట్ల 57లక్షల 22వేల 693 మేర సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు బకాయి పడినట్లు విచారణలో తేలింది.దీంతో మిల్లు యజమానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ రైస్‌మిల్లు 2021-22లో ఖరీఫ్ లో 13,325 టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం మిల్లుకు కేటాయించింది. 5,628 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా, 1,067టన్నులు మాత్రమే ఇచ్చారు. 4,561టన్నుల బియ్యం బకాయి ఉంది.ధాన్యంలో ప్రతి సీజన్‌లో 20శాతం కూడా బియ్యం ఇవ్వలేదని విచారణలో తేల్చారు.ఈ విషయంలో గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లాస్థాయి అధికారులు పెద్దమొత్తంలో అవినీతికి పాల్పడ్డారని విశ్వసనీయ సమాచారం ప్రధానంగా ఓ జిల్లాస్థాయి అధికారి పాత్ర ఉన్నట్లు సమాచారం. అంతేకాక గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పెబ్బేరు మండలానికి చెందిన ఓ కీలక నేత ప్రమేయం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## పేదలకు ఉపాధి చూపడం అభినందనీయం.

● డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ జిల్లా గవర్నర్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24, రోటరీ సంస్థ ద్వారా పేదలకు ఉపాధి చూపడం అభినందనీయమని మాజీ రోటరీ 3150–జిల్లా గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. రోటరీక్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ మెయినాబాద్ వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు జీవన ఉపాధి కల్పనలో భాగంగా శనివారం బూర్గంపహాడ్ మండలం లోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొత్తమాసు నరసింహారావు అనే వ్యక్తికి 15 వేల రూపాయల విలువ గల తోపుడు బండిని సోలార్ ల్యాంపును అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం ఆధ్వర్యంలో పేదలకు ఉపాధి చూపడం విద్యార్థినీలకు సైకిల్ లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలంవారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.

అనంతరం క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంజి సంపత్, కోశాధికారి రాఘవయ్య దొనకొండ, హేమ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి దేవంగి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచుకు పెళ్లికి పుస్తె మట్టెలు అందజేసిన .చేగుంట సంద్రుగు శ్రీకాంత్





సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 25 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్) మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేదింటి ఆడపడుచుకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ పట్టణానికి చెందిన చింతకింద శామాల %ల%రాములు కుమార్తె దివ్య కు పుస్తె మట్టెలు,అందిచడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ ,మండల్ జనరల్ సెక్రెటరీ కొండిశ్రీనివాస్,మోజమిల్, ,సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ ఉమెన్స్ రైట్స్ చీఫ్ గా ఎన్నికైన డాక్టర్. ఆడే. బ్యూలా జ్యోతి:



సీ కే న్యూస్ :వివరాల్లోకి వెళ్తితే హైదరాబాద్లో శాంతి నగర్ కాలనికి చెందిన డాక్టర్ ఆడే బ్యూలా జ్యోతి అనే మహిళా సమాజంలో స్త్రీలపై జరుగుతున్న దాడులను ఉద్దేశించి స్త్రీలకొరకు వారధిగా తాను నిలబడి మహిళలకు రక్షణ కవచంగా వారి పక్షాన అండగా నిలబడాలనే తన ఆలోచనను నేషనల్ నిందుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఉన్నతాధికారులతో చర్చించినప్పుడు డాక్టర్ ఆడే బ్యూలా జ్యోతికి ఉన్నా సామాజిక స్పృహనుబట్టి నేషనల్ ఉమెన్స్ రైట్స్ చీఫ్ ఆఫ్సర్ గా ఎన్నుకొని నేషనల్ నిందుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధిష్టానం ఈ రోజున డాక్టర్ ఆడే బ్యూలా జ్యోతికి ఉత్తర్వులు జారీ చేసినట్లు డాక్టర్ ఆడే బ్యూలా జ్యోతి మీడియాకు తెలిపారు.

ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కొరకు తన వంతుగా కృషి చేస్తానని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సమాజంలో మహిళా హక్కుల కొరకు తన గొంతుకను వినిపించుట కొరకు నాకు కలిపించిన ఇట్టి గొప్ప అధికృతనుబట్టి నేషనల్ నిందుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్. ఎస్.హెచ్. విజయ్ మోహన్ రావు గారికి, నేషనల్ డి.జి.పి.ఓ.ఓ. డాక్టర్.సి.హెచ్. ప్రవీణ్ రావు గారికి, నేషనల్ డైరెక్టర్. జాన్ కాంతారావు గారికి, నేషనల్ లీగల్ అడ్వైజర్. వెల్దుల కృష్ణ యాదవ్ గారికి, సీనియర్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్. పీటర్ నాయక్ లకావత్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమిలీలో పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,అశ్వాపురంలోని ఎమిలీ పబ్లిక్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ మన పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని, కృష్ణుడు,గోపికల వేషధారణలో వచ్చిన విద్యార్థులను మెచ్చుకుని,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఉట్టికొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మహమ్మారి పై కదం తొక్కిన విద్యార్థి యువత



సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:

రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ

ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ ఎక్సైజ్ జిల్లా సూపరిటెండెంట్ గాయత్రి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మహమ్మారిపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ దాని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్న సందర్భంలో యువత గంజాయి మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకునే దిశగా అడుగులు వేయకుండా వారికి అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేసేందుకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కొల్లాపూర్ పట్టణంలో వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు యువతతో కలిసి పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.

ముందుగా ఆర్టీసీ కార్యాలయం ముందు ర్యాలీ ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ లు జెండా ఊపి ప్రారంభించారు ర్యాలీ ముందు భాగంలో డ్రగ్స్ గంజాయి మహమ్మారి వేషధారణ చూపరులను ఆకట్టుకుంది. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మ తేజ అధ్యక్షత న ఏర్పాటు చేసిన వేదిక దగ్గర సెయింట్ జోసెఫ్ విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారిపై చేసిన ప్రదర్శన విద్యార్థులను ఆలోచింపజేసింది ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ మాట్లాడుతూ గతంలో ఇలాంటి అవర్నెస్ ర్యాలీలు నిర్వహించిన పరిస్థితి లేదు నేడు ఎందుకు వస్తున్నది అన్నది ఆలోచించాలి ముఖ్యంగా సోషల్ మీడియా లో మంచిని వదిలేసి చెడు వాటికి ఎక్కువ ఆకర్షణ అవుతున్నారు. డ్రగ్స్ గంజాయికి ఎక్కువ అలవాటు కావడానికి కారణము డిప్రెషన్ లో ఉన్నామని ఏదో బాధ ఉందని దాన్ని తీసుకుంటే రిలీఫ్ అవుతామనే భ్రమలో పడుతూ పక్కవారు తాగుతున్నారని అలవాటు పడితే తమ జీవితాలు నాశనమవుతాయని జిల్లాలో దీనిపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని దొరికితే వదిలే ప్రసక్తేలేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై కఠినంగా వ్యవహరిస్తున్నదని తల్లిదండ్రులు కూడా తమ పిల్లల మానసిక స్థితిని గమనిస్తూఉండాలని పిలుపునిచ్చారు రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల సంస్కృతి మన దేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వాళ్ళు దురలవాట్లను మనకు రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మంచిని తీసుకొని చెడును వదిలేయాలని డ్రగ్స్ గంజాయి అనేది సుడిగుండం లాంటిది దానిలోకి వెళ్లడమే తప్ప తిరిగి వచ్చిన దాఖలాలు లేవని దాని నుండి తక్కువ మంది బయటపడతారని దాని మూలంగా కుటుంబమే కాకుండా చుట్టూ ఉన్నవారు కూడా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉన్నదని యువత క్రీడలపై మక్కువ పెంచుకొని ఏదో ఒక ఆట ఆడాలి తప్ప చెడు వ్యసనాలపై దృష్టి కేంద్రీకరించరాదని ఆయన సూచించారు. చదువు క్రీడలు తప్ప ఇంకో ఆలోచన లేకుండా మెలగాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ ప్రాంతంలో కూడా ఇలాంటి మహమ్మారిని దరి చేరనివ్వకుండా జాగ్రత్త వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు జిల్లా డి.ఎస్.పి బి.శ్రీనివాస్ మరియు ఎక్సైజ్ సూపరెంట్ గాయత్రి మాట్లాడుతూ యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకొని కుటుంబాలకు శోకం మిగిల్చవద్దని సూచించారు.అనంతరం డ్రగ్స్ మరియు మహిళల రక్షణ పై చిన్నారి ఆలేఖ్య పడిన ర్యాప్ సాంగ్ ఆలోచింపజేసింది. కొల్లాపూర్ సీఐ మహేష్ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి కొల్లాపూర్ ఎస్సై హృషీ కేశ్ కోడేర్ ఎస్సై గోకరి పెంట్లవెల్లి రామన్ గౌడ్ పెద్దకొత్తపల్లి సతీష్ ఎక్సైజ్ సిఐ నాగిరెడ్డి ఎస్సై హనుమంతు మరియు పోలీసు ఎక్సైజ్ శాఖల సిబ్బంది రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు మరియు ప్రస్తుత మరియు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గాయత్రి హైస్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 24.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి హైస్కూల్లో ఈరోజు ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు శ్రీమతి అనురాధ మేడం ఆధ్వర్యంలో నిర్వహించినారు.

ఉపాధ్యాయ సిబ్బంది మాట్లాడుతూ.

ముఖ్యమైన హిందూ పండుగల్లో ఒకటి. శ్రీకృష్ణుడిని విష్ణుమూర్తి 8వ అవతారంగా శ్రీకృష్ణుడి జన్మదినాన్నే కృష్ణాష్టమిగా జరుపుకుంటాం. శ్రీకృష్ణుడు సుమారు 5వేల సంవత్సరాల క్రితం మధురలో జన్మించాడు. విష్ణుమూర్తి 8వ అవతారంగా కన్నయ్య జననం జరిగింది. అలాగే దేవకీ మాతకు అష్టమ సంతానంగా శ్రీకృష్ణుడు జన్మించాడు.

ఈ పండుగలో అత్యంత ముఖ్యమైన అంశం దహీ హండి. అంటే ఉట్టి కొట్టడం. ఒక పిరమిడ్‌ను ఏర్పాటు చేసి పెరుగుతో నింపిన కుండను దానిలో పెట్టి పగులకొడతారు. దీనినే దహీ హండి అంటారు. శ్రీకృష్ణుడు జన్మించిన సమయం నుంచి కృష్ణ జయంతిని అర్ధరాత్రి వరకూ జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పసుమటి మురళీధర్ రెడ్డి .కొంత బిక్షపతి .పాలకూర్ల వెంకటేశం .బీమిడి కవిత రెడ్డి .గుండ్ల రమ .మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుచున్న జిఎం(సిఎంసి) జి మోహన్ రెడ్డికి సన్మానం.



సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24, సింగరేణిలో సుదీర్ఘ కాలం పని చేసిన కార్పొరేట్ జిఎం (సిఎంసి) జి. మోహన్ రెడ్డికి ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మణుగూరు ఏరియాకు విచ్చేసిన వీరికి శనివారం నాడు జనరల్ మేనేజర్ కార్యాలయం లో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు. సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పని చేసి సంస్థకు వీరి సేవలు ఎంతగానో ఉపయోగ పడినాయని కొనియాడారు. 41 ఏళ్ల సర్వీసు లో ఉద్యోగుల, అధికారుల, యాజమాన్య మన్ననలు పొందారన్నారు. రిటైర్మెంట్ తర్వాత శేష జీవితాన్ని సుఖసంతోషాలతో పాటు గడపాలన్నారు.

అనంతరం మణుగూరు ఏరియాలో ఏరియా సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ షఫీయుద్దీన్ కి ఆర్జీ–3 ఏరియాకు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా వారికి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా సన్మానం చేశారు

ఈ సన్మాన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి పికేఓసిప టి లక్ష్మీపతి గౌడ్, ప్రాజెక్ట్ అధికారి కేపిజియూ వీరభద్ర రావు , ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, డిజిఎం( కేసిహెచ్‌పి) మధన్ నాయక్ డిజిఎం( ఫైనాన్స్) ఎం అనురాధా గారు, డిజిఎం (ఎస్ఎంఎస్) ప్లాంట్ నరసింహ స్వామి , ఏరియా సెక్యూరిటీ అధికారిఅబ్దుల్ షఫీయుద్దీన్ , ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు అందజేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,** శనివారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, పాత్రికేయులు, నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దీనిలో భాగంగానే నూతన రెవెన్యూ చట్టం 2024 ముసాయిదా బిల్లు రూపొందించిందని కలెక్టర్ చెప్పారు . నూతన చట్టం రూప కల్పనలో రైతులను, ప్రజలను మేధావులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వర్క్ షాప్ లో నిర్వహించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. బిల్లు అంశాలు, రైతుల భూ రికార్డులు పకడ్బందీగా ఉండాలని ఉద్దేశం తో ముసాయిదా బిల్లుపై మేధావులు విద్యావేత్తలు, రెవెన్యూ అధికారులు, రిటైర్డ్ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు, రైతులు, రైతు సంఘం నాయకులు, తమ సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. రైతులు మాట్లాడుతూ చట్ట మార్పు చేసేటప్పుడు భూ సర్వే నిర్వహించాలని, భూమిపై ఉన్న రైతులు మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ ఉండాలని, పాత చట్టాలను మార్చి, కొత్త చట్టాలలో ప్రతి సంవత్సరం పహానీలలో నమోదు ఉండాలని, శిస్తు వసూలు మళ్లీ పెట్టాలని, కాస్త కాలం ఉండాలని,ఆర్వోఆర్ ను సవరించాలని, పొజిషన్ కాలం ఉండాలని కబ్జా ఉన్న రైతులకే పట్టా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కొత్త చట్టం గురించి తెలపాలని, గ్రామాల వారిగా ఉన్న సర్వే నెంబర్లలో భూమి ఎక్కువగా ఉంటుందని సరిచేయాలని, భూమి అమ్మిన వారి పేర్లను తొలగించాలని, ధరణి పోర్టల్ వల్ల రైతులకు చాలా నష్టం జరిగిందని దాన్ని తీసేయాలని, ఈ చట్టం ద్వారా గతంలో జరిగిన తప్పులు మళ్ళీ జరగకూడదని, భూములను మ్యాపింగ్ చేయాలని, రైతు బంధు తీసుకుంటున్న రైతుల భూములను పరిశీలించాలన్నారు.ఆధార్ నమోదు తో పాటు మరేదైనా కార్డు కంపల్సరిగా తీసుకోవాలని, కొత్త చట్టంలో అప్పీల్ ఉండాలని, పొజిషన్ కాలం కూడా ఉండాలని, ప్రభుత్వం చట్టంపై రైతుల అభిప్రాయాలు తీసుకొని చట్టం చేయడం చాలా సంతోషంగా ఉందని, సాదా బైనామా చేసే అధికారం డివిజన్ అధికారులకు ఇవ్వాలని, గిఫ్ట్ రిజిస్ట్రేషన్ లో సర్టిఫికెట్స్ అన్ని అప్లోడ్ చేయాలని, జమాబందీ జరగాలని, ఏ రైతు అప్పిలైన జిల్లా లెవల్లో అయిపోవాలని, గ్రామాల వారీగా రికార్డులు చేపట్టాలని, భూ సమస్యల అప్పిలేటదారిటీ జిల్లా స్థాయిలో ఉండేలా చూడాలని, ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి నియమించాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశానికి రానివారు, నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే %తీశీతీ2024- తీవజవ్వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో అప్లోడ్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్ బార్ అసోసియేషన్ సభ్యులు సోమేశ్, తాసీల్దార్లు, న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది, అరిటైర్డ్ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

దొరికిన మద్యం సీసాలు, కారు సీజ్



**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలం మండపాక గ్రామంలో 24 వ తారీకు సాయంత్రం వాజేడు ఎస్సై -2 ఇమ్మానుయేల్ పెట్రోలింగ్ చేయుచుండగా పోలీస్ వారిని చూసి కారులో పారిపోతున్న అనుమానం వచ్చి వెంబడించిన పోలీసులు ఆ కారును అదుపులోకి తీసుకున్నారు.

టాటా జస్ట్ కారు నెంబర్ టీఎస్ 03ఈబి3600 కారుని తనిఖీ చేయగా అందులో ఎటువంటి అనుమతి లేకుండా మద్యం సీసాలు లభించాయి. వెంటనే పోలీస్ వారు పంచుల సమక్షంలో కారును సీజ్ చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి పేరు తేజ, శంకర్ రాజు పల్లి గ్రామం ఎటునాగారం మండలం పైన కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ పెట్రోలింగ్లో వాజేడు ఎస్సై- 2 సివిల్ మరియు సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 24** టేకులపల్లి లోని గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ముందస్తుగా ఘనంగా జరిపినారు ఈ కార్యక్రమంలో చిన్నారులు గోపికలుగా కృష్ణులుగా వేషధారణలో వచ్చి వేడుకలలో పాల్గొని అందరిని అలరించినారు వేష ధారణలో ఉన్న విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడ పూన్యానాయక్ మాట్లాడుతూ కృష్ణుడు అష్టమి రోజు జన్మించినందున అందరూ ఈరోజును కృష్ణాష్టమిగా జరుపుకొని ఉట్టి కొట్టటం ఆనవాయితీ అలాగే మన పాఠశాలలో కూడా శ్రీకృష్ణుని యొక్క పుట్టినరోజును మనందరం కూడా ఈ విధంగా వేడుకలు నిర్వహించుకొనుచున్నాను మనమందరము కూడా మన సంస్కృతి సంప్రదాయాలను మరచిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను మన పాఠశాలలో జరుపుకొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల పరస్పాండెంట్ బోడ పూన్యా నాయక్ పాఠశాల ప్రిన్సిపల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి ఉపాధ్యాయులు గంగా ,స్వాతి, రేణుక ,సంధ్య, లలిత ,సంజు, భవాని మరియు సుశీల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## రాష్ట్రస్థాయి అవార్డు దక్కించుకున్న సత్తుపల్లి డిపో.

- మూడు లక్షల రూపాయల చెక్కు, కప్ ను ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అందుకున్న డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి.




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** 2023 24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రగతి చక్ర అవార్డులలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి సత్తుపల్లి డిపో మొదటిస్థానం సాధించినది.

ప్రతి సంవత్సరం ప్రగతి చక్ర అవార్డులను టీజీఎస్ ఆర్టిసి యాజమాన్యం అత్యుత్తమ ప్రదర్శన ఘనపరిచిన డిపోలకు అందజేస్తుంది దానిలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం సత్తుపల్లి డిపో మొదటి స్థానంలో నిలవడంతో అందుకుగాను మూడు లక్షల రూపాయల చెక్కును , కప్ ను మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా శనివారం హైదరాబాదులో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అందుకున్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో కూడా రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి అందుకున్న సత్తుపల్లి డిపో మరింతగా శ్రమించి ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి స్థానానికి ఎగబాకి అందరి మన్ననలు పొందినది. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడం పట్ల సత్తుపల్లి డిపో మేనేజర్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. టీం స్పిరిట్ తో అందరూ కష్టపడి పనిచేయడంతోనే రెండు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో సత్తుపల్లి డిపోకు అవార్డులు వస్తున్నాయని ఆమె సందర్భంగా అన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన డిపో గా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్న సత్తుపల్లి డిపో లో పనిచేయడం సంతోషకరంగా ఉందని అన్నారు.

వరుసగా రెండు సంవత్సరాలుగా ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం ఆనందకరమన్నారు. అదేవిధంగా అత్యుత్తమ ప్రదర్శన ఘనపరిచి రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకున్న ప్రైవేట్ డ్రైవర్లు ఇద్దరూ సత్తుపల్లి డిపో వారు ఉండటం విశేషం. ఉత్తమ డ్రైవర్లుగా సిహెచ్ కిషోర్ (2169 బస్సు డ్రైవర్ కం ఓనర్), కే రాంబాబు (2255 బస్సు డ్రైవర్) లు ఉత్తమ డ్రైవర్ లుగా ఎంపిక అయి అవార్డులు అందుకున్నారు. వీరిని డిపో మేనేజర్ అభినందించారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా అవార్డుల పంట పండిస్తున్న సత్తుపల్లి డిపో ఉద్యోగులు, అధికారులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలతో, అమ్మాయిలు గొల్లభామల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉట్టి కొట్టారు మరియు కృష్ణుని పాటలకు ఘనంగా నృత్యాలు చేశారు. గొల్ల భామలు ఆటపాటలతో ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని యొక్క గొప్పతనాన్ని, ఆయన లీలలను పిల్లలకు చక్కగా వివరించారు. ఉత్తమ పాత్రధారి కి బహుమతి ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జీలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్లాక్ లో యూరియా విక్రయాల ఘటనలో ఇల్లందు పిఏసిఎస్ కార్యదర్శి హరి ప్రసాద్ సస్పెండ్

- ఇంచార్జ్ కార్యదర్శి బాధ్యతలు గ్రంధి హీరాలాల్ కు అప్పగింత




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 24,** ఇల్లందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శ హరిప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ డి సి ఓ ఖుర్షిద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంచార్జ్ కార్యదర్శి బాధ్యతలను గతంలో పనిచేసిన మాజీ కార్యదర్శి గా పనిచేసిన గ్రంధి హీరోలాలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బ్లాక్ లో యూరియా విక్రయాలు జరిపిన ఘటనపై హరిప్రసాద్ తో పాటు మరో తాత్కాలిక ఉద్యోగి రమేష్ ను కూడా సస్పెండ్ చేశారు సంఘంలో చోటుచేసుకున్న అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతుందని అధికారులు

## కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

- పలు పాఠశాలలో వైద్య శిబిరం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 24,** టేకులపల్లి మండలం మద్రాస్ తండాలో, దంతెల తండాలో కోయగూడెం ఆశ్రమ హైస్కూల్లో బోడు హైస్కూల్లో స్టేషన్ తడికలపూడిలో కొండంగుల బోడు గ్రామాలలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్స అందించడం జరిగింది దంతెల తండా గ్రామం లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై, కీటకాల ద్వారా వచ్చే వ్యాధులపై, కలుషితమైన ఆహారం నీటి ద్వారా వచ్చే వ్యాధులపై ,గాలి ద్వారా వచ్చే అంటు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది వ్యాధులు అవి వ్యాపించే విధానం వ్యాధులు రాకుండా మన జీవనశైలి ఎలా ఉండాలో ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం మలమూత్రాలు విసర్జన చేయడం చట్టరీత్యా నేరం అని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం అనేది మన జీవన విధానంలో ఒక భాగం గా చేసుకోవాలని అలాగే ముఖ్యంగా ఆహారం తీసుకోవడానికి ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు అత్యంత పరిశుభ్రంగా కడుక్కోవాలని ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల దృశ్యా గాలి ద్వారా వ్యాపించే అంటు వ్యాధులు బాగా విద్యంభిస్తున్నాయని తద్వారా జలుబు దగ్గు వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదవుతున్నాయని ఇలాంటి వ్యాధులు ఉన్నవాళ్లు మాస్కులు ధరించాలని తద్వారా ఇప్పుడు ప్రబలుతున్న వైరల్ జ్వరాలను అరికట్టవచ్చని ప్రతీ మంగళవారం శుక్రవారం డ్రైడే నిర్వహించి దోమల పెరుగుదలను అరికట్టడం ద్వారా డెంగ్యూ గున్యా మలేరియా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని పగటిపూట కుట్టే టైగర్ దోమ ద్వారా వచ్చే గున్యా జ్వరాలు కీళ్ల నొప్పులతో ఎక్కువగా నమోదు అవుతున్నాయి కాబట్టి దోమల కుట్టకుండా నిండుగా బట్టలు ధరించాలని దోమతెరలు మరియు దోమల నిరోధక రసాయనాలు వాడుకోవాలని ప్రమాదకరం కాని గున్యా జ్వరాల వల్ల వచ్చే నొప్పులకు అతిగా నొప్పి నివారణ మందులు వాడటం వల్ల దీర్ఘ కాలం లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు .అన్నిటికంటే ముఖ్యంగా వ్యాధుల నుండి త్వరగా బయటపడాలంటే మానసిక ఆరోగ్యంతో పాటు బలమైన వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉండడానికి మనకు అందుబాటులో ఉన్న ఆహార పదార్థాల తోటి తయారు చేసుకున్న చక్కటి పోషకాహారం ప్రతినిత్యం తీసుకోవాలని ప్రతిరోజు ఎక్కువ నీరు తాగాలని రోజుకి కనీసం 7 గంటల నిద్ర పోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ గారితో పాటు ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ,హెల్త్ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ నాగు బండి వెంకటేశ్వర్లు గుజ్జ విజయ, కౌసల్య సింగ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు శైలజ అమూల్య రుక్సానా ఏఎన్ఎంలు రమా కుమారి సులోచన వెంకటరమణ సైదమ్మ మానస సుజాత అరుణకుమారి కోయగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్ పీడీ మోతిలాల్ ఉపాధ్యాయులు కిషోర్ సింగ్ హాము జానకి తార బాయి మంగమ్మ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీ, జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించండి

- కేజీబీవీలో నాసిరకం భోజనం అందిస్తున్న ఎస్ఓ పై చర్యలు తీసుకోవాలి.
- జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ అధ్యాపక పోస్టును భర్తీ చేయాలి.
- జూనియర్ కళాశాలలోని అన్ని గదులలో కరెంటు సౌకర్యం అందించాలి.
- జూనియర్ కళాశాల బిల్డింగ్ మరమ్మతులు చేయించాలి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 24:** స్థానిక టేకులపల్లి జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం కళాశాలలోని ముఖ్యమైన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న కామర్స్ అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. కళాశాలలోని అన్ని గదులలో విద్యార్థులకు కరెంటు సౌకర్యం కల్పించాలన్నారు. కళాశాలలోని గదులలో ఫ్యాన్లు,లైట్లు, కనీస సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలోని అన్ని గదుల్లో ఫ్యాన్లు,లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలోని విద్యార్థులకు కనీసం మినరల్ వాటర్ సదుపాయం లేదన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించుకుండా విద్యార్థులకు ప్రభుత్వ విద్యను అందించడంలో మొండి చేయి చూపెడుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే కాలేజీలో నెలకొన్న సమస్యల పరిష్కరణ చేసే దానికోసం కళాశాలలో నూతన ఎస్ఎఫ్ఐ కమిటీని ఏర్పాటు చేశారు. కళాశాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఉదయ్ కుమార్, అరుణ్ మరో 20 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.స్థానిక టేకులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆకస్మికంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారన్నారు. కేజీబీవీ లో కోతులు సంచరిస్తూ విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు. మెనూలో ఉన్న భోజనం పెట్టడం లేదన్నారు. విద్యార్థులకు కోడిగుడ్లు, అరటి పండ్లు రెగ్యులర్గా ఇవ్వడం లేదన్నారు. విద్యార్థులు తక్కువ మంది ఉన్నారు అనే కారణంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు క్లాసులు రెగ్యులర్గా నిర్వహించడం లేదన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, రెగ్యులర్ క్లాసులు నిర్వహించకుండా కేజీబీవీ లో సౌకర్యాలు కల్పించకుండా గాలికి వదిలేసారన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, విద్యను అందించకుండా పూర్తిగా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ నిర్వాహకులు ఎస్ఓ మేడం మీద అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, కళాశాల కమిటీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు ..

## యదగిరిగుట్టలో నూతన రెస్టారెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆగస్టు 24 ( సి కె న్యూస్ )** యదగిరిగుట్టలో పట్టణంలో ఫ్లేవర్స్ ఇన్ రెస్టారెంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా ప్రారంభించారు.

యాదగిరిగుట్ట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లేవర్స్ ఇన్ రెస్టారెంట్ ని శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.నాణ్యమైన ఆహారాన్ని పట్టణ మరియు భక్తులకు అందించాలని కోరుతూ రెస్టారెంట్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ విజయ్



**తల్లాడ: ఆగష్టు 24 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** ప్రభుత్వ విప్, అలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా ఖమ్మం జిల్లా తల్లాడ మండల అక్షర విజేత రిపోర్టర్ శనివారం యాదగిరిగుట్ట క్యాంప్ ఆఫీస్ లో వారిని కలిసి గడిచిన ఎమ్మెల్యే ఎన్నికలలో గెలుపొంది, ప్రభుత్వ విప్ గా పదవి పొందిన ఐలయ్యకు విజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. రిపోర్టర్ గా మంచి స్థాయికి వెళ్లాలని ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.

# స్నేహితుడి మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 24:**యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన బత్తి వెంకట నరసింహారెడ్డి రోడ్డు ప్రమాదం లో మృతిచెందగా శనివారం రోజు బోడుప్పల్ లోని నరసింహారెడ్డి స్వగృహంలో అతని మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యే నివాళు లర్పించారు.

మధ్యప్రదేశ్ లోని భూపాల్ ట్రిపుల్ ఐటీ లో కొడుక్కి సీటు రావడంతో కాలేజీలో జాయిన్ చేసి తిరిగి వస్తుండగా బస్ యాక్సిడెంట్లు జరిగిన ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు బీర్ల ఐలయ్య స్నేహితుడు నరసింహారెడ్డి. మృతి చెందారు. కాగా అతడి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి....

- డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ మారకద్రవ్య వ్యతిరేక సదస్సు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,**ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) పాల్వంచలో "యాంటీ– ర్యాగింగ్ మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన" అనే అంశంపై అవగాహన సదస్సు ను డిసిప్లినరీ కమిటీ మరియు యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆర్. సతీష్ కుమార్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ యొక్క ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ర్యాగింగ్ కు పాల్పడడం గాని మారక ద్రవ్యాలను వినియోగించడం కానీ చేయరాదని, దీనివలన విద్యార్థుల యొక్క భవిష్యత్తు అంధకారం అవుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి తన యొక్క లక్ష్యంపై దృష్టి సారించి ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టంతో కష్టపడి చదవాలని తెలియజేశారు. మరొక ముఖ్య అతిథి వి.వినయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాల్వంచ, మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాలలో ఎటువంటి ర్యాగింగ్ కు పాల్పడకూడదని ర్యాగింగ్ చేసినట్లయితే వారికి చట్టపరమైన చర్యలతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని దీనివలన వారు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ బి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో కళాశాలలో చదువుకొని వారి యొక్క తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని, ఇటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకూడదని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ డిస్పినరీ కమిటీ కోఆర్డినేటర్లు డి..రమేష్, డాక్టర్ వేముల కామేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పారిల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, పి శ్రీనివాసరావు, డాక్టర్ స్వరూప రాణి, శ్రీదేవి ,విమల , దీపిక,హారిక మరియు నాన్ టీచింగ్ స్టాఫ్,విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

# చైతన్య టెక్నో స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 24:** హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో వచ్చి అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణారావు, ఇన్చార్జిలు సంధ్య, నాగ కన్య, నాగమల్లేశ్వరి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**సి కె న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండలం లోని ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలంతో పాటు వేలేరు, రాంపూర్ కు చెందిన మొత్తం 28 మంది లబ్ధిదారులకు 28 లక్షల 3 వేల 248 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 43 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 12లక్షల 56వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ,

గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిందని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘన పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ఏలాంటి నియమ, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లనే ప్రజలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని , తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం అన్నారు. కళ్యాణ లక్ష్మీ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నెలలోపే చెక్కులు అందజేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో పనిచేసే అధికారులు నిజాయితీగా పనిచేయాలని అన్నారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు రుణమాఫీ పైన అనవసరమైన విమర్శలు బి ఆర్ఎస్ పార్టీ చేస్తున్నారని అది సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు ఋణ మాఫీ చేస్తున్నారని ఇప్పటికే రెండు విడతల్లో రైతు రుణమాఫీ జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన రైతులకు రుణ మాఫీ చెసే బాధ్యత నాదని స్పష్టం చేశారు. ధర్మసాగర్ మండలానికి ప్రత్యేక గుర్తింపు కోసం, ఈ ప్రాంత దేవనూరు గుట్టలు, ధర్మసాగర్ చెరువు కలిపి ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళనని తెలిపారు. ధర్మసాగర్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జానపద సామ్రాట్ పురస్కారం అవార్డు అందుకున్న


- దప్పు కళాకారుడు అమరవరపు సతీష్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 24:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్, తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రపంచ జానపద దినోత్సవాన్ని (22-08-2024) పురస్కరించుకొని విశాఖపట్నం, గురజాడ కళాక్షేత్రం వేదికగా ఉత్తరాంధ్ర జానపద జాతర 2024 ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి తెలంగాణ రాష్ట్రం తరఫున సతీష్ మహిళా డప్పు బృందం విన్యాసం మరియు ఒగ్గు డోల్ విన్యాసాల ప్రత్యేక ప్రదర్శనలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ గారు, హోంశాఖ మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు, ప్రఖ్యాత చలనచిత్ర నటులు హాస్యబ్రహ్మ బ్రహ్మానందం గారు రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం నిర్వహించిన పురస్కార ప్రధానోత్సవములో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన యువ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ డప్పు కళకు అందిస్తున్న సేవలకు గాను "జానపద సామ్రాట్" గౌరవ పురస్కారాన్ని రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి వారి చేతుల మీదుగా అందజేసి గౌరవంగా సత్కరించారు. ఈ యొక్క అవార్డు రావడానికి కృషి చేసిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా, మామిడి హరికృష్ణ గారికి %ద% అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మహిళా డప్పు కళా బృందం సభ్యులు అపర్ణ, గంగ, రమణ, సంధ్య, మార్తా, జ్యోతి,అనిత,వీరబాబు, శోభన్ , కల్పనా, స్వరూప, నాగమణి, రేణుక, రాణి,రజిత, ధనమ్మ,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# 2014 నుంచి 4 బడ్జెట్లో 35. 29 లక్షల మంది రైతులు కి 16,124 వేల కోట్ల రుణమాఫీ చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం.

- అవగాహన లేకుండా మాట్లాడటం ఇకనైనా మానుకోండి.
- దన్నాన తరుణ్ కుమార్.
- భద్రాచలం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 24,** 17వేల కోట్లు మిగులు బడ్జెట్ లో ఉన్న రుణమాఫీకి సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం 2014లో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం తీర్చిదిద్దాలని రైతుకు అండగా ఉండాలని వ్యవసాయ రంగంలోనే తెలంగాణమే నెంబర్ వన్ గా ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రుణమాఫీ దఫాలుగా చేసిన మాట నిజం, కాదా రైతు బంధు నిజం కదా రైతు బీమా నిజం కాదా అని తెలిపారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ఏ రాష్ట్రంలో అయినా ఇలాంటి పథకాలు ఇచ్చారా ప్రజలకి ..?**

2014 లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఒకరు ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పి 35 .29 లక్షల రైతులకు రాను ప్రభుత్వం 16,124 కోట్లు రూపాయల రుణాలు మాఫీ చేసింది కెసిఆర్ ప్రభుత్వం మీకు తెలియనిది ఏంటంటే 2014 నుంచి దఫ దఫాలుగా అంటే నాలుగు దఫాలుగా 35 .29 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది.

రైతులకి రుణమాఫీ చేస్తానని చెప్పి మాయ మాటలు చెప్పి ఈరోజు వరకు కూడా రైతుకి రుణమాఫీ అందలేదని రైతులు ధర్నా చేస్తుంటే సీఎం ఏమో ఢిల్లీ ప్రోగ్రాములు పెట్టుకుంటాడు మంత్రులు ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్ళ లెక్కలు చెప్తూ ఉంటారు ప్రజలకు స్పష్టత లేని మాట ఇస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు అడుగుతుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం దీన్ని ఎగదోస్తుందని తప్పుదోవ పట్టిస్తున్న కొందరు అర్థం చేసుకోవాలి రెండోసారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఓటాన్ ఎకౌంటు బడ్జెట్లో ప్రభుత్వం ఆరు వేల కోట్లు జమ చేసింది 10 సంవత్సరాల అధికారంలో లేరు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏం జరిగిందనేది ప్రజలకి చెప్పడంలో విఫలమైతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు 10 సంవత్సరాల కేసీఆర్ పాలన గురించి చెప్పుకోవడానికి అర్హులు కాదు వీళ్ళు ఎందుకంటే అన్ని సంక్షేమ పథకాలు రైతులకి ఎలివేల కృషి చేసిన ప్రభుత్వమే కేసిఆర్ ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి ఏదైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన తప్పుడు ఆరోపణలు రుణమాఫీ చేయలేదు గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అన్న మాటని తీవ్రంగా ఖండిస్తున్నాం అవగాహన తెచ్చుకొని ఓటాన్ బడ్జెట్ అకౌంట్లో జమ చేసిన డబ్బులు గానీ, 2014 నుంచి 17 దాకా బడ్జెట్లో నాలుగు దఫాలుగా పెట్టి 35.29 లక్షల రైతులకి రుణమాఫీ జరిగిందా లేదా అనేది ఒకసారి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధారాలు చూసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు.

# యాదాద్రి పుణ్యక్షేత్ర సన్నిధి సమీపంలో ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆగస్టు 24 ( సి కె న్యూస్)**యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి పుణ్యక్షేత్ర సన్నిధి సమీపంలో నిత్యం పెద్ద ఎత్తున భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు సామాన్య భక్తుల ఆకలి తీర్చుకునేందుకు పుణ్యక్షేత్ర సన్నిధి సమీపంలో ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్రి సమయంలో బస చేసే వాడితో పాటు ఇక్కడి సామాన్య భక్తులు వారి ఆకలి తీర్చుకునేందుకు హోటల్స్ తినడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు హోటలలో విపరీతంగా ధరలు ఉండడంతో సామాన్య భక్తులు ఇబ్బంది పడుతున్నారు అందుకే ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ కోకల సందీప్, జిల్లా కోకన్వీనర్ శ్రావణ్ కుమార్, మండల సంయోజ శివకృష్ణ, షర్టు నాని, నల్ల గణేష్ ,పవన్, కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,**స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లా ఆధ్వర్యంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు

ముందుగా విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణల తో అలరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాల ఆవరణ మొత్తం ను ప్రత్యేకంగా అలంకరించి అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత ఉట్టికొట్టుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు రమేష్ బాబులు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలన్న లక్ష్యం తోనే లిటిల్ ఫైబర్స్ విద్యా సంస్థలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించామని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో కూడా రానిచ్చేందుకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని గుర్తు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వామ్యం అవటంవల్ల మానసిక ఉత్తేజం పెంపొందించడమే కాక విద్యార్థులు దాగి ఉన్న కలను వెలికి తీసే అవకాశం ఉంటుందని వారు స్పష్టం చేశారు. కృష్ణాష్టమి ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు ఉట్టి కోటడం చూసి తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అందరికీ విద్య అందించడమే ఓపెన్ యూనివర్సిటీ లక్ష్యం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 24,**"అందరికీ నాణ్యమైన విద్య" –డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పాల్వంచ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లు జరుగుచున్నవి. నాణ్యమైన విద్యను అందరికీ అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఏర్పడి నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయం, పాల్వంచలో డిగ్రీ అడ్మిషన్లు జరుగుచున్నవని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ మరియు బిఆర్ అంబేద్కర్ కో. ఆర్డినేటర్ పారిల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఉన్నత విద్యకు దూరమై నటువంటి మహిళలు ,గృహిణులు, యువత సద్వినియోగం చేసుకోగలరు. డిగ్రీ స్థాయిలో బిఏ, బీకాం, బీఎస్సీ నందు చేరుట కొరకు ఈ నెల 31 వరకు గడువును పెంచడం జరిగింది. విద్యార్థులు పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్ గానీ, ఓపెన్ ఇంటర్మీడియట్ గాని, డిప్లమా గాని, రెండు సంవత్సరాల ఐటిఐ ను పూర్తిచేసిన అందరూ అర్హులని, ఈ సదవకాశాన్ని అందరు వినియోగించుకుని నాణ్యమైన విద్యను పొందగలరని తెలియజేశారు. వివరాలకు పారెల్లి శ్రీనివాస్ కోఆర్డినేటర్ను సంప్రదించగలరు.

7981259800, 73829 29727. అని కోరారు

# రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ






- జనవరి మాసం నుండి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణి
- మారుమూల మఠంపల్లి మండలాన్ని రాష్ట్రంలోనే గుర్తించే విధంగా మారుస్తాను
- ఎనిమిది నెలలో మఠంపల్లి మండలానికి 108 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు
- మూడు దశబ్దాలుగా చౌటపల్లి, రఘునాథపాలెం గ్రామ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకొన్నందుకు ధన్యవాదములు
- రఘునాథపాలెంలో 2.75 కోట్లతో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు
- విద్య, వైద్యం, విద్యుత్,త్రాగునీరు సమస్య లేకుండా చేస్తాను
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 24:**రైతులందరికి రెండు లక్షల రుణ మాఫీ చేసినామని మాఫీ కానీ వారు మండల వ్యవసాయ అధికారులను కలిసి ధరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మఠంపల్లి మండలం చౌటపల్లి వేణుగోపాల స్వామి దేవాలయానికి మూడు అంతస్తుల రాజ గోపుర నిర్మాణానికి శంకుస్థాపన, రఘునాథపాలెం లో ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో 40 లక్షల రూపాయలతో 500 మెట్రిక్ టన్నుల సామార్థ్యంతో నిర్మించిన గోదాంను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ చౌటపల్లి, రఘునాథపాలెం పక్క మంతుల గూడెం గుండ్లపల్లి గ్రామాలతో మూడు దశబ్దాల పరిచయం ఉందని ఈ టెంపుల్ మాజీ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆనాడు రామిరెడ్డి కాలనీ పేరుతో వందల ఇండ్ల ప్లాట్లు పెట్టి ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆనాటి నుండి నేటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క ఇంటిని కూడా నిర్మాణం ఈ మండలంలో చేపట్టలేదని అది అందరికి తెలుసని

అదేవిధంగా మండలంలో ఎటు చూసినా రహదారులు, లిఫ్టులు మన హయాంలో జరిగిన వేనని ఇంకా రానున్న రోజుల్లో ఎంతో అభివృద్ధి చేస్తానని నేను ఎలక్షన్లలో మీకు మీరు అడగకపోయినా నేను మాటిస్తున్నానని చౌటపల్లి గ్రామం హుజూర్నగర్ కి దగ్గరగా ఉంది కాబట్టి మీ గ్రామం నుంచి పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు హుజూర్నగర్ లోని రామస్వామి గుట్ట దగ్గర అట్టివారికి ఇండ్లను ఇప్పించడం జరుగుతుందని నిజమైన నిరుపేదలను గ్రామ నాయకులు గుర్తించి వెంటనే మాకు సమాచారం అందజేయాలని అదేవిధంగా దేవాలయ ప్రోగ్రాంకు హైదరాబాదు నుండి రావడం నాకు చాలా సంతోషంగా ఉందని రాజగోపురం నిర్మాణం త్వరగా తిన పూర్తి చేయాలని అదేవిధంగా మండలంలో ట్రాన్స్ఫార్మర్లు మోటర్లు దొంగలు ఎత్తుకెళు_న్నారని రైతులు చెప్పటమే కాదు మీరు కూడా బాధ్యతగా ఉండి వాటి పట్ల జాగ్రత్త వహించాలని దేశంలో రాష్ట్రంలో బిజెపి గ్రాఫ్ తగ్గిపోయిందని కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతుందని వాళ్లు ఎన్ని మాయమాటలు చెప్పినా ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రతిపక్షం పై సిబిఐ ఎడి కేసులు పెట్టిన 2029 లో భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నాడని రానున్న రోజుల్లో ఈ దేశానికి అప్పుడు మంచి రోజులు వస్తాయని ఈ సందర్బంగా మంత్రి అన్నారు.80 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి ప్రమాణాలతో 10 మీటర్ల వెడల్పు తో హుజూర్ నగర్ నుండి మట్టపల్లి బ్రిడ్జి వరకు, చౌటపల్లి నుండి మేళ్లచెర్వు వరకు డబుల్ రోడ్ మంజూరు చేయటం జరిగిందని దీనితో ఈ ప్రాంత భూమి రేట్లు పెరుగుతాయని మంత్రి అన్నారు.మారుమూల మఠంపల్లి మండలం నుండి రాష్ట్రం లోనే అభివృద్ధి చెందిన మండలంగా మారుస్తా అని మంత్రి ఈ సందర్బంగా అన్నారు.

జనవరి మాసం నుండి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తామని,పేదోడు కడుపునిండా సన్న బియ్యం తినే రోజులు వచ్చాయని మంత్రి అన్నారు. రాష్ట్రములో చిన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్ట్ లకే అధిక ప్రాధాన్యత ఇచ్చి 6 లక్షల ఎకరాలను ఆయకట్టు లోకి తీసుకొస్తామని అలాగే లిఫ్ట్ లో ట్రాన్సపార్మర్స్, మోటార్ల భద్రత కు రైతులనుండి కూడా సహాయ సహకారాలు అందించాలని మంత్రి కోరినారు.

తదుపరి రఘునాథపాలేం లో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో 40 లక్షల రూపాయలతో 500 మెట్రిక్ టన్నుల గోదాం ని ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు పి ఎ సి ఎస్ పరిధిలో 3.13 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయటం జరిగిందని, మిగిలిన వారు మండల వ్యవసాయ అధికారులని కలవాలని వారికి కూడా మాఫీ జరుగుతుందని మంత్రి అన్నారు. గతంలో రఘునాథపాలెం గ్రామానికి నాలుగు వైపుల మేళ్లచెర్వు, మఠంపల్లి, గుండ్లపల్లి, చింత్రియాలకు డబుల్ రోడ్లు వేపించటం జరిగిందని, సబ్ స్టేషన్ నిర్మించానని,1500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించటం జరిగిందని, గుండ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సస్యశ్యామలం చేయటం జరిగిందని మంత్రి అన్నారు.కోటి రూపాయలతో షాదిఖానా,కోటి రూపాయలతో కమ్యూనిటీ హాల్,50 లక్షలతో ఎస్ సి కాలనీ లో సి సి రోడ్లు,20 లక్షలతో గ్రామ పంచాయతీ బిల్డింగ్,5 లక్షలతో బస్ స్టాండ్ నిర్మించుటకు నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఇల్లు లేని వారికి, రేషన్ కార్డులు లేని వారికి త్వరలో ఇల్లులు, రేషన్ కార్డు లు మంజూరు చేయటం జరుగుతుందని అలాగే ఆయకట్టు ని మరింత అభివృద్ధి చేయుటకు లిఫ్ట్ ల సామార్థ్యం పెంచుతానాని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమం లో డి.సి.సి.బి చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి, ఆర్.డి.వో శ్రీనివాసులు, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ సులోచన, తహసీల్దార్ మంగ,ఈ.ఓ.లక్ష్మణ్, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య,గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చేవరకు పోరు ఆగదు

- హౌసింగ్ కమిటీ నిర్లక్ష్య ధోరణి మారాలి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు సూచన
- డైరెక్టర్ల ఇంటిని ముట్టడించి నిరసన తెలిపిన జర్నలిస్టులు
- ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్
- వారం రోజుల్లోగా హౌసింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని అల్టిమేటం

**ఖమ్మం ఆగస్టు 24 సికె న్యూస్ :** 400 మంది జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు, గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని, వారి ఆశలపై నీళ్లు చల్లే విధంగా హౌసింగ్ కమిటీలోని కొందరు సభ్యులు వ్యవహరిస్తున్న తీరు మారాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు హెచ్చరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమేష్ బాబు మాట్లాడుతూ.. ఇళ్లస్థలాల ప్రక్రియ రోజు రోజుకు తీవ్ర జాప్యం కావడం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కమిటీలో ఇష్టం లేనివారు తక్షణమే తప్పుకోవాలని, కమిటీలో ఉన్నవారు బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాలయాపన చేస్తూ గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

హౌసింగ్ కమిటీ మార్పు అనివార్యమైతే ఆ దిశగా నూతన కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కమిటీలో మార్పులు చేర్పులు అవసరమైతే అదనంగా మరి కొంతమంది సభ్యులను కమిటీలోకి చేర్చుకోవాలని సూచించారు. కమిటీలో కొందరు వ్యక్తుల మధ్య బేధాభిప్రాయాలు వచ్చి సమన్వయ లోపం తో సమావేశాల నిర్వహణకు కాలయాపన జరుగుతున్నట్లు వస్తున్న ప్రచారానికి స్వస్తి పలకాలని కోరారు. జర్నలిస్టుల ఆకాంక్ష నెరవేరేవరకు ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోగా తక్షణమే హౌసింగ్ కమిటీ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో ప్రెస్ క్లబ్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని అందుకు హౌసింగ్ కమిటీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**డైరెక్టర్ల ఇంటి ఎదుట గాంధీ గిరి తరహా జర్నలిస్టుల నిరసన :**

ఇళ్ల స్థలాల ప్రక్రియలో హౌసింగ్ కమిటీ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హౌసింగ్ కమిటీ డైరెక్టర్ల ఇంటి ఎదుట మొదటి విడతలో గాంధీ గిరి తరహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హౌసింగ్ కమిటీ డైరెక్టర్లు సివిఆర్ శ్రీనివాస్ కు గులాబీ పువ్వులు అందజేసి నిరసన వ్యక్తం చేశారు. మరో డైరెక్టర్ మాటేటి వేణు నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ కు జర్నలిస్టులు వెళ్లగా ఆ సమయంలో వేణు లేకపోవడంతో అతను నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ గేటు వద్ద రోజా పూలతో నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ తమ వంతు కృషి చేయాలని డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సమావేశం జరుగుతుండగా హౌసింగ్ కమిటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఖదీర్, డైరెక్టర్ కనకం



సైదులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబుకు ఫోన్ చేసి జరిగిన పరిణామాలపై జర్నలిస్టుల సమక్షంలో లౌడ్ స్పీకర్ ద్వారా వివరణ ఇచ్చారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, కెరటం నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మహిళా జర్నలిస్ట్ లు ఈశ్వరి, శ్రీదేవి, జర్నలిస్ట్ నేతలు పానకాలరావు, వెంకటకృష్ణ, తిరుపతిరావు, గోవింద్, నరేంద్ర, బండి కుమార్, పులి శ్రీను, ఉత్కంఠం శ్రీను, అక్షర విక్షణం రమేష్, హుస్సేన్, వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఖాసిం, ఉపేందర్, వేణుగోపాల్, వెంకట్, గణేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా గ్రీన్ ఉడ్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 24:** హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో గ్రీన్ఉడ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మా లూర్దు మరెడ్డి. డైరెక్టర్ తుమ్మా సరిత, కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి. చిన్నారులు. తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదు

- బీఆర్ఎస్ ధర్నాలో రైతులు లేనే లేరు
- సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య



**పెబ్బేరు ఆగస్టు24 (సి కే న్యూస్)**బీఆర్ఎస్ పార్టీకి రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ఆ పార్టీ అధికారంలో ఉన్న 10ఏళ్లలో చేయలేని రైతుల రుణమాఫీ 10నెలల్లో ఏకకాలంలో చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రాష్ట్రంలో రైతు భరోసా,2లక్షల వరకు ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా నిలబడి నిరూపించుకున్న రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు.మొన్న జరిపిన బీఆర్ఎస్ రైతు ధర్నాలో రైతులు ఎవరూ లేరని, రాజకీయ నిరుద్యోగులు మాత్రమే హడావిడి చేశారని పేర్కొన్నారు. బ్యాంక్ అకౌంట్, ఆధార్, పాస్ బుక్ లలో ఉన్న పేర్ల మధ్య తేడా వంటి సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయాధికారులను కలిసి మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి తప్పకుండా రుణమాఫీ చేస్తారని రైతులెవరూ అధైర్య పడవద్దని, రుణమాఫీ అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారని అన్నారు. సుమారు 18వేల కోట్లు రూపాయలు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ అయ్యాయని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఉదయం ధర్నా అని, సాయంత్రం మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాలలో ఉంటారని ఎద్దేవా చేశారు.

# కళాకారులకు పుట్టినిల్లు హుజూర్నగర్ నియోజవర్గం



## మొదటి రోజు అలరించిన కళోత్సవాలు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 24:** హుజూర్ నగర్ పట్టణంలో సాయిబాబా కళ్యాణమండపంలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ జానపద కళా ఉత్సవాలు రంగస్థలం పౌరాణిక కళోత్సవాలు మొదటి రోజు ఉర్రూతలూగించడంతో చూసిన ప్రజానికం ఆనందం వ్యక్తం చేశారు

23,24,25 తారీకుల్లో నిర్వహిస్తున్న ఇట్టి కలోత్సవాల కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులు అధిక సంఖ్యలో విచ్చేసి తమ కళా ప్రదర్శనలు ప్రదర్శించారు.

అన్నమయ్య భజన మండలి గాయకులు

సీనియర్ కళాకారులు చప్పిడి బిక్షం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హుజూర్నగర్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చెంచు లింగన్న, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి వీరు నాయుడు కలోత్సవాల నిర్వాహకుడు దొంతగాని సత్యనారాయణ కళాకారులు జొన్నలగడ్డ గోవిందు, ఎం దామోదరచార్యులు, కంబాల శ్రీనివాస్, కొట్టు బాబు తదితరులు పాల్గొని కలోత్సవాల గురించి మాట్లాడారు.



ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన చెక్క భజనలు,బంజారా నృత్యాలు,జానపద నృత్యాలు అలరించాయి హైదరాబాద్ ప్రముఖ కళాకారుని చాగంటి సాయి లక్ష్మి ప్రదర్శించిన సత్య హరిశ్చంద్ర కాటిసీను, హుజూర్నగర్ సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ బృందం ప్రదర్శించిన మోహిని భస్మాసుర నృత్య నాటిక, వెంపటి కళాకారులు ప్రదర్శించిన చిరుతల భజన, లంబాడి డాన్స్, ఏకపాత్రలు ప్రజలను అలరించాయి.

ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్లు వీరబాబు, నాన్ జి, ఇట్టి మల్ల వినోద్, భద్రాచలం, మణిదీప్ నియోజకవర్గ కళాకారులు పాల్గొన్నారు.